# యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)

1-9-52/E/3, రాంనగర్, హైదరాబాద్ - 500 020. (T.S.) INDIA. Ph.: 9550504718, 9030757571

# దెబోరా స్వరం

సంపుటి : 16 సంచిక : 1 జనవరి - ఫిబ్రవరి 2023 విడి ప్రతి వెల రూ. 5/- సం॥ర చందా రూ॥ 100/-


సంపాదకీయం

## నీకు మేలు కలుగును

- జాయ్ చెరియన్

*సంపాదకురాలి కలమునుండి...*

దెబోరాస్వరం పాఠకులకందరికీ ప్రభువు నామములో శుభములు.

**“ఆయనతో సహవాసముచేసినయెడల నీకు సమాధానము కలుగును ఆలాగున నీకు మేలు కలుగును. ఆయన నోటి ఉపదేశమును అవలంబించుము ఆయన మాటలను నీ హృదయములో ఉంచుకొనుము. సర్వశక్తునివైపు నీవు తిరిగినయెడల నీ గుడారములలోనుండి దుర్మార్గమును దూరముగా తొలగించినయెడల నీవు అభివృద్ధి పొందెదవు. మంటిలో నీ బంగారమును ఏటిరాళ్లలో ఓఫీరు సువర్ణమును పారవేయుము. అప్పుడు సర్వశక్తుడు నీకు అపరంజిగాను ప్రశస్తమైన వెండిగాను ఉండును. అప్పుడు సర్వశక్తునియందు నీవు ఆనందించెదవు దేవునితట్టు నీ ముఖము ఎత్తెదవు. నీవు ఆయనకు ప్రార్థనచేయగా ఆయన నీ మనవి నాలకించును నీ మ్రొక్కుబళ్లు నీవు చెల్లించెదవు. మరియు నీవు దేనినైన యోచనచేయగా అది నీకు స్థిరపరచబడును నీ మార్గములమీద వెలుగు ప్రకాశించును. నీవు పడద్రోయబడినప్పుడు - మీదు చూచెదనందువు వినయముగలవానిని ఆయన రక్షించును. నిర్దోషి కానివానినైనను ఆయన విడిపించును అతడు నీ చేతుల శుద్ధివలన విడిపింపబడును.”** - యోబు 22:21-30

నేను దేవునితో నడుస్తూ ప్రార్థిస్తూ స్తుతిస్తున్నప్పుడు ఇందులో ఉన్న వాగ్దానాలన్నీ లెక్కించి స్వతంత్రించుకొన్నాను. విశ్వాసంద్వారా ప్రార్థించి పొందాను. ఎలీఫజు యోబుతో మాట్లాడుతున్నాడు. యోబులో పాపమున్నందున అతడు శ్రమపడుతున్నాడనుకొంటున్నాడు. కాని యోబు యథార్థవంతుడు, నీతిమంతుడు, దేవునియందు భయభక్తులు గలవాడు, చెడుతనాన్ని విసర్జించినవాడని దేవుడు సాక్ష్యమిస్తున్నాడు (యోబు 1:1). యోబులో చెడుతనము లేదు. అతడు దేవునితో సహవాసము చేసేవాడు, దేవునితో నడిచేవాడు, పరిశుద్ధుడు కాని దేవుని చిత్తప్రకారము శ్రమపడుతున్నాడు.

ఈ వాక్యభాగములో ఎంతో సత్యముంది. ఈ మాటలు విశ్వాసులకు తగినవి అని నేను గ్రహించాను. ఆయనతో సహవాసముచేసినయెడల నీకు సమాధానము కలుగుతుంది. నీవు దేవునితో సహవాసము చేసినప్పుడు నీకు కలిగే ప్రతిఫలము సమాధానము ఈ లోకస్తులతో సాంగత్యము చేసినా ఈ లోకకార్యములు ఎన్ని చేసినా నీకు లభించదు. గాని దేవునితో సహవాసము చేసినప్పుడు నీకు సంతోషం సమాధానము, మేలు కలుగుతుంది. దేవుని కలిగినవారు తప్పక వారి జీవితంలో మేలు అనుభవిస్తారు. కీడు రాకుండా దేవుడు వారిని కాపాడుతాడు. ఆయన నోటి ఉపదేశమును అవలంబించుము అనగా నీవు దేవుని మాటను నీ హృదయములో భద్రపరచుకోవాలి. ఆయన ఆజ్ఞ నీకు దీపముగాను ఉపదేశము నీకు వెలుగుగా ఉండాలి. దేవుని మాటలు నీ హృదయమందు ఉంచుకొని నీవు సర్వశక్తునివైపు తిరగాలి. మీరు దేవునియొద్దకు రండి అప్పుడాయన మీయొద్దకు వస్తాడు. నీవు సర్వశక్తునివైపు తిరగాలంటే నీవు ఆయనకు ప్రార్థన చేయాలి. దేవునితో సాంగత్యము చేయడం, దేవుని సన్నిధి అనుభవించడం, దేవునితో సహవాసము చేయడము ఎంతో ప్రాముఖ్యమైనది. నీవు సర్వశక్తునివైపు తిరిగి నీ గుడారములోనుండి దుర్మార్గమును దూరముగా తొలగించినయెడల నీవు అభివృద్ధి పొందుతావు.

కొందరు అభివృద్ధి చెందాలని ఆశిస్తారు; దేవా, నన్ను దీవించుమని ప్రార్థిస్తారు కాని గుండెలో ఉన్న పాపాన్ని తొలగించుకోవడం, గృహంలోనుండి దుర్మార్గాన్ని తొలగించుకోవడం వారికి కష్టంగా ఉంటుంది. అందుకే వారు వర్ధిల్లలేకపోతున్నారు. మనకు మేలు కలుగకుండునట్లు మన పాపమే కారణముగా మారిపోతుంది. కావున నీ హృదయంలోనుండి నీ గుడారములోనుండి దుర్మార్గమును తొలగించుకొన్నప్పుడు దేవుడు నిన్ను అభివృద్ధిలోకి నడిపిస్తాడు. ఇప్పుడు నీవు కొద్దిగా ఉన్నా తుదకు నీవు మహాభివృద్ధిలోకి వస్తావు. ఇప్పుడు నీవు కొద్దిగా ఉన్నావు. కాని నీవు దేవుని మాటలు అనుసరించినప్పుడు దేవుడు నిన్ను తప్పక మహాభివృద్ధిలోకి నడిపిస్తాడు.

మంటిలో నీ బంగారమును, ఏటిరాళ్లలో ఓఫీరు సువర్ణమును పారవేయుము (యోబు 21:24). దేవుడు ఎందుకు బంగారాన్ని ఏటి రాళ్లలో పడవేయమంటున్నాడంటే దేవునికంటే విలువైనది ఏదీ నీ జీవితములో ఉండకూడదు. మీరు బంగారం, వెండి, ఓఫీరు సువర్ణము సంపాదించు కొందామని అనుకొంటున్నారు. అవన్నీ నశించిపోతాయి కాని దేవునితో నీకున్న బంధమే చిరకాలము నిలుస్తుంది. బంగారముకంటే ఓఫీరు సువర్ణముకంటే వెండికంటే లోకరీతిగా ఉన్న ధనంకంటే నీకు ఎక్కువ విలువైనవాడు దేవుడే. దేవునికన్నా మించినది ఈ లోకంలో ఏదీ లేదు. అందుకే యేసుప్రభువు - మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును అని చెప్పాడు.

నీవు దేవునికి ప్రాధాన్యత ఇచ్చి అన్నిటికన్నా దేవుని ముందుగా పెట్టుకొన్నప్పుడు సర్వశక్తుడు నీకు అపరంజిగాను ప్రశస్తమైన వెండిగాను ఉంటాడు. దేవుడే నీ బంగారం, నీ పాలు, నీ స్వాస్థ్యం. దేవుడే నీ సమస్తం. దేవుడే నీకు భూషణమౌతాడు. దేవుడే నీ ఆభరణం, దేవుడే నీకు సూర్యుడు, కేడెము. ఇన్ని వాగ్దానాలు ఈ వాక్యభాగంలో చూసి నేను చాలా ఆనందించాను. దేవునితో సహవాసము చేసినప్పుడు నీవు సర్వశక్తునియందు ఆనందిస్తావు. ఈ లోకరీతిగా ఎంతో మంది సంతోషముకొరకు ఎంతో వెదకుతారు, ఎంతో ప్రాకులాడుతారు కాని వారికి సంతోషము దొరకదు. ఆనందసంతోషములు దేవునియొద్ద దొరుకుతాయి. పౌలు భక్తుడు - **“ఎల్లప్పుడును ప్రభువునందు**

**ఆనందించుడి, మరల చెప్పుదును ఆనందించుడి."** – ఫిలిప్పీ. 4:4 అంటున్నాడు నీవు శ్రమల్లోకూడా సర్వశక్తునియందు ఆనందిస్తావు. పరిస్థితులు నీపై ఎటువంటి ప్రభావమును చూపించవు. ఎట్టి పరిస్థితిలోనైనా దేవుడు నీకు ఆనందము అనుగ్రహిస్తాడు.

దేవునితట్టు నీ ముఖమును ఎత్తెదవు. నీవు నీ ముఖము మట్టి మనిషితట్టు గాక దేవునితట్టు ఎత్తాలి. నీవు ఆయనకు ప్రార్థనచేయగా ఆయన నీ మనవి ఆలకించును. కొన్నిసార్లు కొందరు –దేవుడు ఎందుకు నా ప్రార్థన వినడంలేదు? అని అనుకొంటారు. **"రక్షింపనేరక యుండునట్లు యెహోవా హస్తము కురుచకాలేదు విననేరక యుండునట్లు ఆయన చెవులు మందము కాలేదు మీ దోషములు మీకును మీ దేవునికిని అడ్డముగా వచ్చెను మీ పాపములు ఆయన ముఖమును మీకు మరుగుపరచెను గనుక ఆయన ఆలకింప కున్నాడు."** – యెషయా 59:1–2. మీరు దీవింపబడకుండునట్లు మీ పాపములే అడ్డుగా ఉన్నాయని భక్తుడు అంటున్నాడు. పాపము తొలగించుకొని ప్రార్థిస్తే ఆయన నీ మనవి ఆలకిస్తాడు. అప్పుడు నీవు నీ మ్రొక్కుబడులు చెల్లిస్తావు. అప్పుడు నీవు దేనినైనా యోచన చేస్తే అది నీకు స్థిరపరచబడుతుంది. దేవుని కలిగి ఉండడమువలన నీవు చేసిన పని సఫలమౌతుంది; నీ కార్యాలు నెరవేరుస్తాడు. దివారాత్రము దేవునివాక్యము ధ్యానించువాడు ధన్యుడు. అతడు చేయునదంతయు సఫలమౌతుంది. నీవు యోచించిన కార్యం నీకు స్థిరపరచబడుతుంది. నీ మార్గములు అంధకారమయము కాదు. దేవుడు నీకు వెలుగుగా ఉన్నాడు గనుక నీ మార్గములమీద వెలుగు ప్రకాశిస్తుంది; నీవు నడచిన మార్గమంతా వెలుగుమయమై యుంటుంది.

నీవు పడద్రోయబడినప్పుడు మీద చూచెదనందువు. ఎవరైనా నిన్ను పడద్రోసినా నీవు పడిపోవు. దేవుడు నీ చేయి పట్టుకొనియున్నాడు. నీవు పడినను తిరిగిలేస్తావు. నీ కన్నులు దేవునితట్టు ఎత్తావు గనుక నీకు ఓటమి కలుగదు. నీతిమంతుడు ఏడు మార్లు పడినను తిరిగిలేస్తాడు. దేవుడు నీతిమంతుని వదిలిపెట్టడు. దేవుడు – పడుతున్న నిన్ను లేపి చక్కగా నడిపిస్తాడు. వినయముగలవారిని ఆయన రక్షిస్తాడు. "నిర్దోషి కానివానినైనను ఆయన విడిపించును". నిర్దోషి కానివానిని దేవుడెలా విడిపిస్తాడు. దేవునికి సమస్తము సాధ్యము. ఆయన సమస్తమును చేయగలడు. దేవుడు వాని పాపములు క్షమించి విడుదల అనుగ్రహిస్తాడు. "అతడు నీ చేతుల శుద్ధివలన విడిపింపబడును." నీవు దేవునికి అనుకూలమైన పరిశుద్ధజీవితం జీవించినప్పుడు నీద్వారా ఇతరులకు విడుదల కలుగుతుంది. నేను గతంలో చర్లపల్లి జైలు దర్శించి దాదాపు 900 మందికి పైగా ఖైదీలకు దేవుని వాక్యం అందించాను. పాట పాడి దేవుని కొనియాడాను. అందులో అనేకులు దేవుని ఎరుగనివారు. నేను వారికి లూకా 19:1–10 వాక్యభాగమునుండి జక్కయ్య గూర్చి బోధించాను. ప్రభువు పాపియైన జక్కయ్యను ఎలా రక్షించాడో వివరించాను. అప్పుడు అనేకమంది పురుషులు కన్నీరు కారుస్తున్నారు. నేను మరల వచ్చినప్పుడు యాపిల్స్, బిర్యానీ ప్యాకెట్స్ తేవాలా అంటే – ఏదీ వద్దు, మాకు విడుదల కావాలని ప్రార్థించమని కోరారు. దైవసేవకురాలిగా వారి విడుదలకొరకు ప్రార్థించాను. దేవుడు మహాద్భుత కార్యం చేశాడు. గవర్నమెంట్ద్వారా చాలా మందికి విడుదల లభించింది. అందులో ఇద్దరు సంఘానికి వచ్చి సాక్ష్యం చెప్పి దేవుని మహిమపరచారు. దేవుడు మనలను ఆ విధంగా ఆశీర్వదిస్తాడు. నీ ప్రార్థనలు అంగీకరించి నీద్వారా ఇతరులకు విడుదల అనుగ్రహిస్తాడు. నీవు చేయలేని కార్యము ఏదీ ఉండదు.



**జాయ్ చెరియన్**

## సంపూర్ణ రాత్రి ప్రార్థన

**ప్రతినెల చివరి బుధవారము**

**రాత్రి 9 గం॥ల నుండి ఉ॥ 5 గం॥ల వరకు**

**సెంటినరి బాప్టిస్టు చర్చి, సికింద్రాబాద్‌లో జరుగును.**

### యు.పి.ఎఫ్. కార్యక్రమములు

1. **ఆదివార ఉదయకాల ఆరాధన :** ప్రతి ఆదివారము ఉ॥ 6 గం॥ల నుండి ఉ॥ 9 గం॥ల వరకు
   **సండే స్కూల్ :** ప్రతి ఆదివారము ఉ॥ 6 గం॥ల నుండి ఉ॥ 9 గం॥ల వరకు మరియు సా॥ 6 గం॥ల నుండి రా॥ 9 గం॥ల వరకు (Zoom) లో
   **సాయంకాల ఆరాధన :**
   **ఇంగ్లీష్ సర్వీస్:** ప్రతి ఆదివారము సా॥ 4 గం॥ల నుండి సా॥ 6 గం॥ల వరకు (Zoom లో)
   **సండే స్కూల్ :** సా॥ 4 గం॥ల నుండి సా॥ 6 గం॥ల వరకు
   **తెలుగు ఆరాధన:** ప్రతి ఆదివారము సా॥ 6 గం॥ల నుండి రా॥ 9 గం॥ల వరకు
2. **365 రోజులు ఉదయకాల ప్రార్థనలు :** ప్రతిరోజు ఉ॥ 3 గం॥ల నుండి ఉ॥ 7 గం॥ల వరకు (Zoom లో)
3. **యౌవనస్థులకొరకు ప్రత్యేక ప్రార్థనలు :** సోమవారము నుండి శనివారము వరకు మ॥ 2 గం॥ల నుండి 3 గం॥ల వరకు
4. **తల్లుల సహవాసము, మెన్స్ ఫెలోషిప్ & మండే స్కూలు :** ప్రతి సోమవారము సా॥ 6 గం॥ల నుండి రా॥ 9 గం॥ల వరకు
5. **24 × 7 ఎడతెగని ప్రార్థనలు** (Zoom లో)
6. **యూత్ మీటింగ్ :** ప్రతి శనివారము సా॥ 6 గం॥ల నుండి రా॥ 8:30 ని॥ల వరకు

**Zoom id : 9550504718 | Passcode : 7777**

"యెడతెగక ప్రార్థన చేయుడి." – 1 థెస్సలొ. 5:17

**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)** రాంనగర్, హైదరాబాద్ - 500 020.

**నిర్వహించు**



# 24 X 7 నిరంతర ప్రార్థన

**దైవ దర్శనంతో రెవ.డా. జాయ్ చెరియన్ గారు 2023 ఫిబ్రవరి 1వ తేదీన ప్రారంభించిన ఈ నిరంతర ప్రార్థన 24 గంటలు రాత్రింబగళ్లు ప్రభువు రాకడ పర్యంతము జూమ్ద్వారా కొనసాగింపబడును. మీ ప్రార్థన అవసరతలు తెలియజేసినయెడల ఆ సమయంలో అందుబాటులో ఉన్న కాపరులు, నాయకులు, ప్రార్థనవీరులు మీకొరకు ప్రార్థించెదరు.**

**అందరికీ ఆహ్వానము**

**Zoom id : 9550504718 | Passcode : 7777**

# దేవుని సహస్రనామములు

## 353. పస్కా పశువు

– 1 కొరింథీ. 5:7

**“పులిసిన పిండి కొంచెమైనను ముద్దంతయు పులియజేయునని మీరెరుగరా? మీరు పులిపిండి లేనివారు గనుక క్రొత్తముద్ద అవుటకై ఆ పాతదైన పులిపిండిని తీసిపారవేయుడి. ఇంతే కాక క్రీస్తు అను మన పస్కా పశువు వధింపబడెను గనుక పాతదైన పులిపిండితోనైనను దుర్మార్గతయు దుష్టత్వమునను పులిపిండితోనైనను కాకుండ, నిష్కాపట్యమును సత్యమునను పులియని రొట్టెతో పండుగ ఆచరింతము.”** –1 కొరింథీ. 5:6-8

పస్కా పశువు అంటే పాపప్రాయశ్చిత్తముకొరకు అర్పించే బలి పశువు అని అర్థము. యేసుప్రభువు మన పాపప్రాయశ్చిత్తముకొరకు వధింపబడిన గొఱ్ఱెగా, పస్కా పశువుగా మారిపోయాడు. నిర్గమకాండము 12, 13 అధ్యాయములలో పస్కా పశువునుగూర్చి వివరముగా తెలియచేయడమైనది. ఆనాడు యూదులు తమ పండుగలలో మొదటిగా పులియని రొట్టెల పండుగను ఆచరించేవారు. పులియని పిండితో రొట్టెలు తయారుచేసి చేదుకూరతో భుజించేవారు. ఆ విధముగా పండుగ ఆచరించడము మోషే కాలములో దేవుని నియమము. వారు తమ పాపముల ప్రాయశ్చిత్తము కొరకు నిర్దోషము నిష్కల్మషమైన జంతువును వధించి ఆ రక్తముద్వారా తమ పాపములనుండి పరిహారము పొందినట్లు వాక్యములో చూస్తాము. నిర్దోషమైన గొఱ్ఱెపిల్లను వధించి దాని రక్తమును వారి ద్వారబంధముల మీద పూసినప్పుడు మరణదూత వారిని దాటిపోతుంది. కీడు రాకుండ కాపాడబడతారు.

**“నిర్దోషమైన యేడాది మగపిల్లను తీసికొనవలెను. గొఱ్ఱెలలో నుండియైనను మేకలలో నుండియైనను దాని తీసికొనవచ్చును. ఈ నెల పదునాలుగవ దినమువరకు మీరు దాని నుంచుకొనవలెను; తరువాత ఇశ్రాయేలీయుల సమాజపు వారందరు తమ తమ కూటములలో సాయంకాలమందు దాని చంపి దాని రక్తము కొంచెము తీసి, తాము దాని తిని యిండ్లద్వారబంధపు రెండు నిలువు కమ్ములమీదను పై కమ్మిమీదను చల్లి ఆ రాత్రియే వారు అగ్నిచేత కాల్చబడిన ఆ మాంసమును పొంగని రొట్టెలను తినవలెను. చేదుకూరలతో దాని తినవలెను. దాని తలను దాని కాళ్లను దాని ఆంత్రములను అగ్నితో కాల్చి దాని తినవలెను;”** – నిర్గమకాం. 12:6-9

**“కాబట్టి మోషే ఇశ్రాయేలీయుల పెద్దల నందరిని పిలిపించి వారితో ఇట్లనెను. – మీరు మీ కుటుంబములచొప్పున మందలోనుండి పిల్లను తీసికొని పస్కా పశువును వధించుడి. మరియు హిస్సోపు కుంచె తీసికొని పళ్లెములో నున్న రక్తములో దాని ముంచి, ద్వారబంధపు పైకమ్మికిని రెండు నిలువు కమ్ములకును పళ్లెములోని రక్తమును తాకింపవలెను. తరువాత మీలో నెవరును ఉదయమువరకు తన యింటి ద్వారమునుండి బయలు వెళ్లకూడదు. యెహోవా ఐగుప్తీయులను హతము చేయుటకు దేశ సంచారము చేయుచు, ద్వారబంధపు పైకమ్మిమీదను రెండు నిలువు కమ్ములమీదను ఉన్న రక్తమును చూచి యెహోవా ఆ తలుపును దాటిపోవును; మిమ్ము హతము చేయుటకు మీ యిండ్లలోనికి సంహారకుని చొరనియ్యడు. కాబట్టి మీరు నిరంతరము మీకును మీ కుమారులకును దీనిని కట్టడగా ఆచరింపవలెను. యెహోవా తాను సెలవిచ్చినట్లు మీకిచ్చుచున్న దేశమందు మీరు ప్రవేశించిన తరువాత మీరు దీని నాచరింపవలెను.”** – నిర్గమకాం. 12:21-25

పస్కా పశువుయొక్క రక్తపు గురుతులను చూచి సంహారదూత దాటిపోతుంది. రక్తపు గురుతు లేని గృహాలలో సంహారదూత ప్రవేశిస్తుంది. వారి గృహాలలోని ప్రథమ సంతానమును సంహరిస్తుంది. ఐగుప్తీయులను, విగ్రహారాధికులను శిక్షించడానికి వీలుగా ఆనాడు దేవుడు ఈ కట్టడ విధించాడు. తన ప్రజలైన ఇశ్రాయేలీయులను రక్షించడానికి ఐగుప్తీయులను శిక్షించడానికి ఈ పద్ధతి పెట్టాడు. నిర్దోషమైన గొఱ్ఱెపిల్ల రక్తము ఎవరి ద్వారబంధములమీద ఉంటుందో వారికి శిక్షలేదు. పాత నిబంధన కాలములో నిర్దోషమైన గొఱ్ఱెపిల్లను వధించి దాని రక్తమును ద్వారబంధములమీద పూశారు. కాని క్రొత్త నిబంధనలో యేసుప్రభువే వధింపబడిన గొఱ్ఱెగా పస్కా పశువుగా మారిపోయాడు. ఒక్కొక్క కుటుంబములోనుండి ఒక్కొక్కరి పాపప్రాయశ్చిత్తము కొరకు గొఱ్ఱెలను వధించాలంటే ఎంత ఖర్చు, ఎంత కలవరమో ఊహించండి. కాని మనందరి నిమిత్తము ఆయనే పస్కా పశువుగా మారిపోయాడు. దేవునికి స్తోత్రము. ఆ నిర్దోషమైన రక్తముద్వారా సంహారదూత నిన్ను దాటి వెళ్లిపోతున్నాడు. నీకు ఏ కీడు కలుగడము లేదు. ఆయనయందు విశ్వాసముంచువారికి మరణ భయము లేదు. మరణమా నీ ముల్లెక్కడ? ఓ మరణమా నీ విజయమెక్కడ? మరణము నిత్యజీవమునకు ఒక మెట్టుగా మారిపోయింది. యేసుక్రీస్తునందు విశ్వాసముంచువారు ఎవరును నశింపక నిత్యజీవము పొందుతారు. 1. కొరింథీ పత్రిక 5వ అధ్యాయములో పౌలు భక్తుడు క్రీస్తు అనే పస్కా పశువు మనకొరకు వధింపబడెనని అంటున్నాడు. దానికంటె ముందు కొరింథీయులను చాలా ఘాటుగా హెచ్చరిస్తున్నాడు. మీరింకా పాపములోనే ఎందుకున్నారు? మీలో కొందరు జారత్వము జరిగిస్తున్నారు. నేను ఎంతో ప్రయాసముతోను, కన్నీళ్లతోను ఈ సంఘము కట్టాను. పులిసిన పిండి కొంచెమైనను ముద్దంతా పులియజేస్తుందని అంటున్నాడు. పులిసిన పిండిని పౌలు భక్తుడు పాపముతో పోలుస్తున్నాడు. కొన్నిసార్లు మనము – యేసుప్రభువు రక్తముద్వారా కడుగబడ్డాము, కొద్దిగా పాపము చేస్తే ఏమవుతుందిలే అనుకుంటాము. కాని పాపముకొద్దిగా, హెచ్చుగా అని ఏ తేడా లేదు. పులిసిన పిండి కొంచెమైనను ఏ విధముగా ముద్దంతా పులియజేస్తుందో అదే విధముగా నీ పాపము చిన్నదయినా, అది నీ ఆత్మీయ జీవితము, నీ భక్తి జీవితమును చెరుపుతుందని హెచ్చరిస్తున్నాడు.

పాత నిబంధన కాలములో పులియని రొట్టెలు తయారుచేసి చేదుకూరతో వాటిని తిని వధింపబడి అగ్నిలో కాల్చబడిన పస్కా పశువు మాంసమును తింటే వారిక పవిత్రులైనట్లే. వారిలో ఏ పాపము లేనట్లే. కాని ఈనాడు పస్కా పశువుగా వధింపబడిన యేసుప్రభువును స్వరక్షకుడిగా అంగీకరిస్తే నీవు పరిశుద్ధుడవైనట్లే.

**“పితృపారంపర్యమైన మీ వ్యర్థప్రవర్తనను విడిచిపెట్టునట్లుగా వెండి బంగారములవంటి క్షయ వస్తువులచేత మీరు విమోచింపబడలేదుగాని అమూల్యమైన రక్తముచేత, అనగా నిర్దోషమును నిష్కళంకమునగు గొఱ్ఱెపిల్లవంటి క్రీస్తు రక్తముచేత, విమోచింపబడితిరని మీరెరుగుదురు గదా.”**

– 1 పేతురు 1:18,19

నిర్దోషమైన రక్తముచేత మనము విమోచింపబడినవారము ఆయన మనకొరకు సిలువలో పస్కా పశువుగా మారిపోయాడు. ఆయన చిందించిన పవిత్ర రక్తముద్వారా మన పాపములకు ప్రాయశ్చిత్తము కలిగింది. ఆయన అమూల్యమైన రక్తముద్వారా నీతిమంతులుగా పరిశుద్ధులుగా తీర్చబడ్డాము.

దేవా, నీవు నాకొరకు పస్కా పశువుగా వధింపబడ్డావు. నేను చేసిన పాపములకు నీవు బలయ్యావు. నీవు నాకొరకు వధింపబడిన గొఱ్ఱెపిల్లవు. నీ అమూల్యమైన రక్తముద్వారా శాపవిమోచన కలుగుతుంది అని దేవుని స్తుతించి, ప్రార్థించాలి. పస్కా పశువు అనే నామము ధ్యానించినప్పుడు యేసుప్రభువు ఏ విధముగా సిలువలో బలి అయ్యాడో జ్ఞాపకము చేసికోవాలి. మన ప్రాణములు అలసట పడకయు విసుకకయు యుండునట్లు పాపాత్ములు తనకు విరోధముగా చేసిన తిరస్కారమంతయు ఓర్చుకొనిన ప్రభువును మనము తలంచుకోవాలి. ఎవరో ఏదో ఒక మాట అన్నారని అది భరించలేమని ఆత్మహత్యకు ప్రయత్నించడము కాదు కాని సిలువ ధ్యానములు చేసే మనము ప్రతి శ్రమను, బాధను, నిందను, అవమానమును సహించేశక్తి పొందాలి. ఆయన బాధింపబడినను నోరు తెరువలేదు. ఆ విధముగా మనము మారిపోవాలి. ఇంక జీవించునది మనముకాదు క్రీస్తే మనలో జీవిస్తున్నాడు. కనుక ప్రతి పాపమును దుష్కార్యమును విడిచిపెట్టి పరిశుద్ధమైన హృదయములతో ప్రభువును అనుసరిస్తూ నడుచుకుందాము.

## 354. అద్వితీయ కుమారుడు – యోహాను 3:16

**"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను."** – యోహాను 3:16

లోకపాప పరిహారార్థము తండ్రియైన దేవుడు తన ఏకైక కుమారుని ఈ లోకానికి పంపించాడు. పరమును వీడి మనుష్యకుమారునిగా భువికి అరుదెంచి తండ్రియొక్క పరిపూర్ణ చిత్తమును నెరవేర్చాడు. సిలువలో బలి అయ్యాడు. ఆయనయందు విశ్వాసముంచుటద్వారా రక్షణను అనుగ్రహించాడు. అంతేకాదు దేవుని పిల్లలగుటకు అధికారమిచ్చియున్నాడు. తండ్రియొక్క అద్వితీయకుమారునియందు విశ్వాసముంచుటద్వారా మనము కుమారత్వము పొందుతున్నాము.

**"తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచినవారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను."** – యోహాను 1:12

యేసుప్రభువు అద్వితీయకుమారుడు. ఆయనయందు విశ్వాసముంచే ప్రతి ఒక్కరికి దేవుని పిల్లలగుటకు అధికారమిచ్చియున్నాడు. అద్వితీయ కుమారుడైన యేసుప్రభువును విశ్వసించుటవలన నిత్యజీవము, కుమారత్వము, సర్వహక్కులు, వారసత్వము లభిస్తున్నాయి.

**"దేవుని ఆత్మచేత ఎందరు నడిపింపబడుదురో వారందరు దేవుని కుమారులై యుందురు. ఏలయనగా మరల భయపడుటకు మీరు దాస్యపు ఆత్మను పొందలేదుగాని దత్తపుత్రాత్మను పొందితిరి. ఆ ఆత్మ కలిగినవారమై మనము – అబ్బా తండ్రీ అని మొఱ్ఱపెట్టుచున్నాము. మనము దేవుని పిల్లలమని ఆత్మ తానే మన ఆత్మతో కూడ సాక్ష్యమిచ్చుచున్నాడు. మనము పిల్లలమైతే వారసులము, అనగా దేవుని వారసులము; క్రీస్తుతో కూడ మహిమపొందుటకు ఆయనతో శ్రమపడినయెడల, క్రీస్తుతోడి వారసులము."** – రోమా 8:14–17

అద్వితీయకుమారుడు అంటే అర్థమవడానికి చిన్న సంఘటన జ్ఞాపకము చేస్తాను. అమెరికా సంయుక్త రాష్ట్రాల అధ్యక్షుడు అబ్రహామ్ లింకన్. అతని కుమారుని పేరు టాడ్. అబ్రహామ్ లింకన్ తన ఛాంబర్‌లో కూర్చున్నప్పుడు అతనిని కలువడానికి అనేకులు వచ్చారు. వారిలో సైనికులు కూడా ఉన్నారు. చాలా సేపటినుండి ఆయన పిలుపుకొరకు ఎదురు చూస్తున్నారు. కాని ఎవరికీ అనుమతి దొరకలేదు. కొద్ది సేపయిన తరువాత అబ్రహామ్ లింకన్ చాలా బిజీగా ఉన్నారు. ఈ రోజు ఎవరిని కలువడానికి వీలు లేదు. కనుక అందరూ వెళ్లిపోవలసిందిగా మనవి చేస్తున్నాము అని చెప్పారు. ఇంతలోనే అబ్రహామ్ లింకన్ గారి కుమారుడయిన టాడ్ అక్కడకు వచ్చి ఎవరి అనుమతి తీసికోకుండానే నేరుగా అబ్రహామ్ లింకన్ ఛాంబర్‌లోకి వెళ్లిపోయాడు. కొంతసేపయినాక బయటకు వచ్చి గెస్ట్ లాంజ్‌లో కూర్చున్నాడు. ఇదంతా గమనిస్తున్న ఒక వికలాంగుడైన సైనికుడు టాడ్ దగ్గరకు వచ్చి పరిచయము చేసికున్నాడు. టాడ్ ఆ సైనికునితో నీ చెయ్యి ఏ విధముగా విరిగిపోయిందని అడిగినప్పుడు యుద్ధములో విరిగిపోయింది అని చెప్పగానే టాడ్ హృదయము కరిగిపోయింది. నేరుగా తండ్రి దగ్గరకు వెళ్లి వికలాంగుడైన ఆ సైనికుని గూర్చి సిఫార్సు చేశాడు. ఎవ్వరు కలువడానికి వీలులేదని చెప్పిన కొద్దిసేపటికే వికలాంగుడైన సైనికుడికి అబ్రహామ్ లింకన్‌ను కలువడానికి అనుమతి దొరికింది. ఎందుకంటే అబ్రహామ్ లింకన్ కుమారుడైన టాడ్ అతనిగూర్చి సిఫార్సు చేశాడు. తండ్రి కుమారుని మాటను కాదనలేదు. వెంటనే ఆ సైనికుని లోపలికి పిలిపించాడు. ఈ సైనికుడు అబ్రహామ్ లింకన్‌ను కలిసి తన బాధలన్నీ వివరించి చెప్పాడు. అతని బాధలన్నీ విన్న అబ్రహామ్ లింకన్ కనికరముతో కదిలింపబడి ఆ సైనికుడు కోరిన సహాయము చేశాడు.

అలాగే మనము నేరుగా తండ్రియైన దేవునియొద్దకు వెళ్లడానికి వీలు లేదు. కాని అద్వితీయకుమారుడైన యేసుప్రభువు సిలువమరణము ద్వారా తండ్రియైన దేవుని అబ్బా, తండ్రీ అని మొఱ్ఱపెట్టడానికి యోగ్యత లభించింది. ఎప్పుడయితే యేసుప్రభువు సిలువలో మరణించాడో, ఆయన మనకొరకు పస్కా పశువుగా మారిపోయాడో మనకొరకు బలి అయ్యాడో ఆ బలియాగముద్వారా మన పాపములన్నిటికి ప్రాయశ్చిత్తము పొందాము. పరమ పరిశుద్ధుడైన దేవుని అబ్బా, తండ్రీ అని పిలిచే యోగ్యత పొందాము. అద్వితీయకుమారుడైన యేసుప్రభువు తండ్రి కుడిపార్శ్వమందుండి మన పక్షముగా నిరంతరము విజ్ఞాపన చేస్తున్నాడు. ఆయన తండ్రియైన దేవునికి మనకు మధ్యవర్తిగా మారిపోయాడు. యేసుప్రభువు ఏ విధముగా సిలువను సహించి తండ్రియైన దేవుని చిత్తమును సంపూర్ణముగా నెరవేర్చి అద్వితీయ కుమారుడయ్యాడో అలాగే మనముకూడ తండ్రియైన దేవుని చిత్తము నెరవేర్చాలి. తోటి సహోదర సహోదరీలు నశించకుండ వారిని రక్షించడానికి సిలువ సువార్త ప్రకటించి వారిని కుమారత్వములోకి నడిపించి నిత్యజీవమునకు వారసులుగా చేయాలి.

## 355. సర్వోన్నతుడైన దేవుని కుమారుడు

– మార్కు 5:7

**"వాడు దూరమునుండి యేసును చూచి, పరుగెత్తుకొనివచ్చి ఆయనకు నమస్కారము చేసి – యేసూ, సర్వోన్నతుడైన దేవునికుమారుడా, నాతో నీకేమి? నన్ను బాధపరచకుమని దేవుని పేరట నీకు ఆనబెట్టుచున్నానని బిగ్గరగా కేకలు వేసెను."** – మార్కు 5:6,7

యేసుప్రభువు గెరాసేను దేశమునకు వచ్చి దోనె దిగగానే అపవిత్రాత్మలు పట్టిన వాడొకడు ఎదురుపడతాడు. వాడు సమాధులలో నివాసముండేవాడు. వాడిని బంధించడము ఎవరికీ వీలుకావడము లేదు. పలుమార్లు సంకెళ్లతో బంధించడానికి ప్రయత్నిస్తే సంకెళ్లను తుత్తునియలుగా చేసేవాడు. వాడు గొప్ప శబ్దముతో కేకలు వేస్తు రాళ్లతో తన దేహమును గాయపరచుకునేవాడు. అటువంటివాడు దూరమునుండి యేసును చూడగానే దేవునికుమారుడని గుర్తించాడు. వాడు పరుగెత్తుకొని వచ్చి, ఆయనకు నమస్కారము చేసి, యేసూ, సర్వోన్నతుడైన దేవునికుమారుడా, నాతో నీకేమి? నన్ను బాధపరచకుమని దేవుని పేర నీకు ఆనబెట్టుచున్నానని బిగ్గరగా అంటున్నాడు. అపవిత్రాత్మ పట్టినవాడు యేసును సర్వోన్నతుడైన దేవునికుమారుడా అని స్తుతిస్తున్నాడు. సర్వోన్నతుడు అంటే సర్వముమీద ఉన్నతుడు అని అర్థం. దయ్యములు దేవుని గుర్తించి స్తుతిస్తున్నాయి. కావున నీవు నమ్మడము మాత్రమే కాదు, విశ్వాసముతో పాటు క్రియలుకూడ కలిగియుండాలని యాకోబు భక్తుడు కఠినముగా హెచ్చరిస్తున్నాడు.

**"దేవుడొక్కడే అని నీవు నమ్ముచున్నావు. అలాగునమ్ముట మంచిదే; దయ్యములును నమ్మి వణకుచున్నవి."** – యాకోబు 2:19

దేవుని నమ్ముకున్నాము, నామములు ధ్యానిస్తున్నాము, క్రమముగా ఆరాధనకు వెళుతున్నాము అని ఎటువంటి క్రియారూపకమైన విశ్వాసము కనుపరచకుండ ఉండటము భక్తి కాదు. నీ విశ్వాసముతో పాటు తగిన క్రియలు కనుపరచాలి. క్రియలు లేని విశ్వాసము వ్యర్థము, నిష్ఫలమని భక్తుడు అంటున్నాడు.

సర్వోన్నతుడైన దేవుడు మన రక్షణార్థము సర్వోన్నతమైన స్థలమునుండి భూమిమీద మనుష్యకుమారుడిగా జన్మించాడు. పరలోకములో తండ్రి కుడి పార్శ్వమందు కూర్చునే ఆ గొప్ప భాగ్యమును విడిచిపెట్టి మనకొరకు దివినుండి భువికేతెంచాడు. సర్వోన్నతుడైన దేవుని కుమారుడు దాసుని రూపములో వచ్చాడు. తన్ను తాను రిక్తునిగా చేసికొని తండ్రి చిత్తమును పరిపూర్ణముగా నెరవేర్చాడు. దేవదూతలకుకూడ లేనట్టి గొప్ప రక్షణ భాగ్యమును మానవులమైన మనకిచ్చాడు. దేవుని పిల్లలమగుటకు అధికారమిచ్చాడు. **"సర్వోన్నతుడైన దేవునికుమారుడు"** అనే నామము ధ్యానించినప్పుడు దేవుని ఎంతగానో స్తుతించాను.

దయ్యములుకూడా సర్వోన్నతుడైన దేవునికుమారుడా అని స్తుతించాయి కాని లాభమేమిలేదు. వాటికొరకు యేసుప్రభువు రాలేదు. వాటికి ఈ గొప్ప రక్షణభాగ్యము లేదు. దేవదూతలుకూడ దేవుని కొనియాడుతు స్తుతిస్తున్నాయి. కాని దేవదూతలకొరకు ప్రభువు ప్రాణము పెట్టలేదు. దేవదూతలకీ రక్షణ భాగ్యము లేదు. కేవలము మానవులకే ఈ గొప్ప రక్షణ భాగ్యముంది.

సిలువ వేయబడిన క్రీస్తునుగూర్చి ప్రకటించే ధన్యత మనకే ఉంది. దేవదూతలకు లేనట్టి ఈ గొప్ప పరిచర్యను మనకు అప్పగించాడు. నామములతో దేవుని స్తుతించడము కాదు గాని ఒక్కొక్క నామములో ఇమిడియున్న దేవుని శక్తిని విశ్వాసముద్వారా పొంది గొప్పకార్యములు సాధించాలి. ఈ లోకమును జయించగలిగేది మన విశ్వాసమే. సర్వోన్నతుడైన దేవుడు ఏ యోగ్యత లేని మనకొరకు ఉన్నతమైన స్థానమునుండి దిగి వచ్చాడు. నాశనకరమైన, మరణకరమైన పాపపు గుంటలోనుండి జిగటగల దొంగ ఊబిలోనుండి తన బలమైన హస్తములతో రక్షించి రక్షణ బండమీద మన పాదములు బిగించాడు. దేవునికి స్తోత్రము. చాలా మందికి రక్షణ విలువ తెలియదు. యేసుప్రభువుయొక్క సిలువ మరణము విలువ గ్రహించరు. సిలువ మహాత్మ్యమును సిలువలోని ఆశీర్వాదములు గ్రహించి శక్తిమంతులుగా మారిపోవాలి. పాపములో నశించిపోయేవారిని పాపపు ఊబినుండి పైకి లాగాలి. ఒక రోజు నేను వార్తా పత్రికలో చదివాను. డ్రైనేజి క్లీన్ చేస్తు ఒక వ్యక్తి ఆ మ్యాన్‌హోల్‌లో పడి చనిపోయాడు. ఆ వ్యక్తిని రక్షించడానికి దిగిన ఇంకొక వ్యక్తికూడ చనిపోయాడు. ఎందుకంటే ఆ డ్రైనేజ్ మ్యాన్‌హోల్‌లో వ్యర్థములన్ని కలసి విషవాయువులను, భరించరాని దుర్వాసనను ఉత్పత్తి చేశాయి కనుక ఊపిరాడక ఉక్కిరి బిక్కిరై ప్రాణాలు విడిచారు. ఇది చదివినప్పుడు నాకనిపించింది దేవుడు ఎంత గొప్పవాడని. పాపపు ఊబిలో పడి నశించి నిత్యమరణము, నరకాగ్నిపాలు కావలసిన మనలను తన ప్రేమచేత రక్షించి, తనకు స్తోత్రరూపమగు గీతమును మన నోటికి ఇచ్చి క్రీస్తనే బండమీద మన పాదములు స్థిరముగా నిలిపాడు. నిత్యజీవమునకు వారసులుగా చేశాడు. సర్వోన్నతుడైన దేవుని కుమారుడే భూమిమీదకు రాకుంటే రక్షణ సంకల్పము నెరవేరేది కాదు. ఆయన తన్ను తాను తగ్గించుకొని దాసుని రూపము దాల్చి రిక్తునిగా చేసికొని మరణము పొందునంతగా విధేయత చూపి తండ్రి చిత్తమును సంపూర్ణముగా నెరవేర్చి సిలువలో సమస్తము సమాప్తము చేసి ఈ గొప్ప రక్షణభాగ్యమును ఉచితముగా మనకందించాడు. కనుక ఇంత గొప్ప రక్షణను నిర్లక్ష్యము చేయకుండ భయముతో వణకుతో నీ రక్షణను కొనసాగించాలి. దేవుని స్తుతించి, ఆరాధించాలి.

## 356. నీతిమంతుడైన నా సేవకుడు- యెషయా 53:11

**"అతని నలుగగొట్టుటకు యెహోవాకు ఇష్టమాయెను ఆయన అతనికి వ్యాధి కలుగజేసెను. అతడు తన్నుతానే అపరాధపరిహారార్థబలిచేయగా అతని సంతానము చూచును. అతడు దీర్ఘాయుష్మంతుడగును, యెహోవా ఉద్దేశము అతనివలన సఫలమగును. అతడు తనకు కలిగిన వేదనను చూచి తృప్తినొందును. నీతిమంతుడైన నా సేవకుడు జనుల దోషములను భరించి తనకున్న అనుభవజ్ఞానముచేత అనేకులను నిర్దోషులుగా చేయును. కావున గొప్పవారితో నేనతనికి పాలు పంచిపెట్టెదను. ఘనులతో కలిసి అతడు కొల్లసొమ్ము విభాగించుకొనును. ఏలయనగా మరణము నొందునట్లు అతడు తన ప్రాణమును ధారపోసెను. అతిక్రమము చేయువారిలో ఎంచబడినవాడాయెను. అనేకుల పాపమును భరించుచు తిరుగుబాటు చేసినవారినిగూర్చి విజ్ఞాపనముచేసెను."** - యెషయా 53:10-12

ఈ మాటలు ప్రవక్త అయిన యెషయా భక్తుడు యేసుప్రభువుయొక్క సిలువమరణమునుగూర్చి కొన్ని వందల సంవత్సరముల క్రితమే ఆత్మద్వారా ప్రవచించి వ్రాశాడు. యేసుప్రభువును తండ్రియైన దేవుడు నీతిమంతుడైన నా సేవకుడు అని సంబోధిస్తున్నాడు. ఆయన అద్వితీయ కుమారుడు, సర్వోన్నతుడైన దేవునికుమారుడు ఆయనే సిలువ వేయబడిన క్రీస్తు. ఆయనే నీతిమంతుడైన దేవుని సేవకుడు. కుమారుడిగా ఉన్నవాడు దాసునిగా మారిపోయాడు. అతనివలన దేవుని ఉద్దేశము సఫలమయింది. మరణము పొందునట్లు అతని ప్రాణము ధారపోశాడు. జనులను వారి దోషములనుండి నిర్దోషులను చేశాడు. తండ్రియొక్క చిత్తము భూమిమీద సంపూర్ణముగా నెరవేర్చాడు. అందుకే యేసుప్రభువును నీతిమంతుడైన నా సేవకుడని తండ్రియైన దేవుడు సాక్ష్యమిస్తున్నాడు. ఆయన అద్వితీయ దేవుని కుమారుడు. సర్వోన్నతుడైన దేవునికుమారుడైనను దేవుని సేవకుడిగా మారిపోయాడు. నేను పరిచర్య చేయించుకోవడానికి రాలేదు గాని పరిచర్య చేయడానికే వచ్చాను అంటున్నాడు. శిష్యుల పాదములు కడిగి తన నడికట్టుతో వారి పాదములు తుడిచాడు. అంతగా తన్ను తాను తగ్గించుకున్నాడు. ఆయన సేవకుడిగా, దాసుడిగా రిక్తుడిగా మారిపోయాడు. అందుకే తండ్రియైన దేవుడు ఆయనను అంతగా హెచ్చించాడు. ప్రతివాని మోకాలు ఆయన నామములో వంగునట్లు ప్రతివాని నాలుక ఆయనను మహిమపరచేటట్లు ఆయనను హెచ్చించాడు.

**"క్రీస్తుయేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి. ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. మరియు, ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువమరణము పొందునంతగా విధేయత చూపినవాడై, తన్నుతాను తగ్గించుకొనెను. అందుచేతను పరలోకమందున్న వారిలో గాని, భూమిమీద ఉన్నవారిలో గాని, భూమి క్రింద ఉన్నవారిలోగాని, ప్రతివాని మోకాలును యేసునామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామమునకు పైనామమును ఆయనకు అనుగ్రహించెను."** - ఫిలిప్పీ. 2:5-11

ఒకసారి ఎన్.టి.ఆర్. స్టేడియంలో పి.వి. రంగారావుగారు తన సాక్ష్యమును వేలమందిలో పంచుకున్నారు. ఆయన కోర్టుకేసులో చిక్కుకొని, హై బ్లడ్‌షుగర్‌తో నిమ్స్ హాస్పిటల్‌లో రోగిగా ఉన్నప్పుడు నేను ఆయనను దర్శించి ప్రార్థించాను. యేసుప్రభువునుగూర్చి సువార్త అందించాను. సంఘములోకూడా ప్రతిరోజు అతనికొరకు ప్రార్థన యోధులు పట్టువిడువకుండ భారముతో ప్రార్థించారు. దేవుడు అతని జీవితములో గొప్ప అద్భుతము చేశాడు. కోర్టుకేసు కొట్టివేయబడింది. అతడు చెల్లించవలసిన కోట్ల రూపాయలు చెల్లించనవసరము లేదని కేసు పెట్టిన వ్యక్తి కేసు వాపసు తీసికున్నాడు. రోగనివారణ జరిగి స్వస్థత పొందాడు. ఈ విషయము అందరి ముందు బహిరంగముగ సాక్ష్యమిచ్చాడు. యేసుప్రభువు నిజమైన దేవుడని నోటితో ఒప్పుకున్నాడు. రాంనగర్‌లోని యు.పి.యఫ్. సంఘము, జాయ్ చెరియన్ అమ్మగారు నాకొరకు ఎంతగానో ప్రార్థించారు. వారి ప్రార్థనలద్వారా దేవుడు నన్ను స్వస్థపరచాడు. నా కోర్టుకేసు విత్‌డ్రా అయిందని చెప్పాడు. అప్పుడు స్టేజిమీద ప్రముఖ న్యాయవాది ఉన్నాడట. అతనిని చూపిస్తు నేను ఏ అడ్వకేట్ సహాయము తీసికోలేదు. యేసుప్రభువే నా అడ్వకేట్ అని చెప్పారు. చూశారా! ప్రతివాని నాలుక దేవుని మహిమపరుస్తుంది. ఆయన నీతిమంతుడైన దేవుని సేవకుడు. తన జనుల దోషము భరించి వారి పాపపరిహారార్థము తన ప్రాణమును ధారపోశాడు. సేవకు సమర్పించుకొన్నవారికి ఈ నామము శ్రేష్ఠమైన నామము. యేసుప్రభువు ఏ విధముగా తండ్రి చిత్తమును తన పరిచర్యలో నెరవేర్చాడో మాదిరి చూపే నామము. చాలా మంది సేవకు బయలుదేరతారు కాని సొంత చిత్తమును జరిగిస్తారు. చేతిలో పట్టుకునేది పరిశుద్ధ గ్రంథము; చేసేవన్ని విపరీతమైన పనులు. నీతిమంతుడైన నా సేవకుడు అంటే నీతిలేని సేవకులుకూడ ఉంటారని అర్థము. చాలా మంది దేవుని సేవకులుగా పిలువబడుతు గౌరవము పొందుతున్నారు. కాని వారిలో ఏమాత్రము దేవుని నీతి కనిపించడము లేదు. అక్రమము, సొంత చిత్తము జరిగిస్తున్నారు. నీతిమంతులైన సేవకులైతే వారు దేవుని చిత్తమును నెరవేరుస్తారు. యేసుప్రభువు తండ్రియైన దేవునికి ఏవిధముగా విధేయత చూపాడో అదే విధముగా మనము విధేయత చూపుతు తండ్రి చిత్తమునకు పరిపూర్ణముగా సమర్పించుకోవాలి. ఆయన చిత్తము మన పరిచర్యలో నెరవేర్చాలి. ❀

రండి! పాల్గొనండి!! ఆశీర్వదింపబడండి!!!

"సిలువనుగూర్చిన వార్త, నశించుచున్నవారికి వెఱ్ఱితనము గాని రక్షింపబడుచున్న మనకు దేవుని శక్తి." - 1 కొరింథీ. 1:18

# యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)



నిర్వహించు



# సిలువ ధ్యానములు

## (40 రోజులు ఉపవాస ప్రార్థనలు)

తేదీలు : 2023 ఫిబ్రవరి 27 నుండి ఏప్రిల్ 07 వరకు

సమయము : ప్రతి రోజు ఉ॥ 4 గం॥ల నుండి ఉ॥ 7 గం॥ల వరకు

స్థలము : బాప్టిస్టు చర్చి, శాంతి థియేటర్ ప్రక్కన, నారాయణగూడ, హైదరాబాద్.

విలువైన వర్తమానములను అభిషిక్తుల
ద్వారా వినండి! ఆత్మీయ ఆశీర్వాదములను పొందండి!!
మీ అవసరతల నిమిత్తము ప్రత్యేక ప్రార్థనలు చేయబడును.

ప్రతిరోజు సిలువ ధ్యానములు ఉ॥ 4:00 నుండి ఉ॥ 7:00 గం॥ల వరకు
జూమ్ మీటింగ్ మరియు యూట్యూబ్ లైవ్‌లో వీక్షించండి!
Meeting ID: 9550504718, Passcode: 7777

వివరములకు ఫోన్ :
9550504718, 9030757571
Our Website : www.upf.org.in

ప్రభువు దాసురాలు
- జాయ్ చెరియన్
ఫౌండర్ ప్రెసిడెంట్ (UPF)

## అందరికీ ఆహ్వానము

# దేవుని వెయ్యి వాగ్దానములు

## 157. మీరు ఊరకుండి నమ్ముకొనుటవలన మీకు బలము కలుగును. – యెషయా 30:15

**"ప్రభువును ఇశ్రాయేలుయొక్క పరిశుద్ధ దేవుడునగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు. – మీరు మరలి వచ్చి ఊరకుండుటవలన రక్షింపబడెదరు మీరు ఊరకుండి నమ్ముకొనుటవలన మీకు బలము కలుగును."** – యెషయా 30:15

మీరు ఊరకుండి నమ్ముకొనుటవలన మీకు బలము కలుగును అని దేవుని వాగ్దానము. In quietness and confidence shall be your strength. దేవుని నమ్ముకున్నవారు మౌనముగా ఉంటారు. వారు తమ నోరు విప్పనవసరము లేదు. మనము మన నోరు దేవుని సన్నిధిలో విప్పాలి. శత్రువులతో పోరాడటానికి వాక్ కలహమునకు వారు నోరు వాడరు. దేవుని వాగ్దానములతో ప్రార్థించేవారు కేకలు పెట్టరు. కాకిలాగా కుక్కలాగా అరవరు. వారి నాలుకను నోటిని అదుపులో పెట్టుకుంటారు. భక్తిహీనులు నాయెదుట నున్నప్పుడు నా నోటికి చిక్కము పెట్టుకున్నానని దావీదు భక్తుడు అంటున్నాడు. యేసుక్రీస్తు ప్రభువు బాధింపబడినను నోరు తెరువలేదు. బొచ్చు కత్తిరించువాని యెదుట గొఱ్ఱె మౌనముగా నుండునట్లు మౌనముగా ఉన్నాడు. దేవునిబిడ్డలు ప్రభువు చూపిన మాదిరిని అనుసరించాలి. కొంతమందికి చీటిమాటికి కోపము వస్తుంది. ఎడా పెడా నోరు పారేసుకుంటారు. ఇట్లాంటి వాళ్లు దేవుని బిడ్డలేనా? **"అతడు దౌర్జన్యము నొందెను. బాధింపబడినను నోరు తెరవలేదు వధకు తేబడు గొఱ్ఱెపిల్లయు బొచ్చు కత్తిరించువానియెదుట గొఱ్ఱెయు మౌనముగా నుండునట్లు అతడు నోరు తెరువలేదు."** – యెషయా 53:7

మీరు ఊరకుండి దేవుని నమ్ముకొనుటవలన మీకు బలము కలుగుతుంది. దేవుని నామములతో స్తుతిస్తారు వాగ్దానములు ఎత్తిపట్టి ప్రార్థనలు చేస్తారు మళ్లీ నోరు పారేసుకుంటారు. దేవుని ఆశీర్వాదములన్నీ పోగొట్టుకుంటారు. చిల్లుబడిన సంచిలో నీవు 5 కిలోల చక్కెర పోస్తే ఉంటుందా? నీవు రేషన్ దుకాణమునుండి ఇంటికి వచ్చేసరికి సంచి ఖాళీ అయిపోతుంది. దేవుని బిడ్డలు వారిచుట్టూ ఎంత గందరగోళ పరిస్థితులున్నా వారు వారి నిమ్మళత్వమును కోల్పోరు. తుపానులాంటి సమస్యలు ఎదురైనా దేవుని ఆశ్రయించి నిటారుగా నిలబడతారు. దేవుడు నా పక్షముగా కార్యము తప్పకుండ జరిగిస్తాడని తుపానును నిమ్మళింపచేస్తాడని సముద్రపు పొంగును అణచివేస్తాడనే విశ్వాసముతో నెమ్మదిగా ఉంటారు. దేవునికి స్తోత్రము. హల్లెలూయ.

నేను అనేకులకు ఒక వింతగా ఉన్నానని కీర్తనకారుడు అంటాడు. మనముకూడ ఈ లోకమునకు వింతగా ఉండాలి. వారు మనలను చూచి విస్తుపోవాలి. ఇన్ని మాటలు తిడుతుంటేకూడ నోరు విప్పకుండ ఏలాగు మౌనముగా ఉండగలరని ఆశ్చర్యపడాలి. మనము ఊరకుండి నమ్ముకొనుట వలన మనకు బలము కలుగుతుంది. మన బలమంతయు దేవునియందే ఉంది. దేవుని నామములు వల్లించడములో దేవుని స్తుతించడములో మన బలముంది. దేవుని వాగ్దానములను ధ్యానించడములో మన బలముంది. కుటుంబములో స్త్రీలు ముఖ్యముగా నోరు పడేసుకుంటారు. అది లేదు ఇది లేదు అంటూ కేకలు వేస్తూ పురుషులకు నెమ్మది లేకుండ చేస్తారు. ఇంటికి రాగానే అది లేదు ఇది లేదు అంటారు. ఇంత లేటుగా ఎందుకు వచ్చారు అంటూ అనుమానపడుతారు. వారి నోటిద్వారా కుటుంబములు కూల్చుకుంటారు. సంబంధ బాంధవ్యములు కోల్పోతారు. నేను మీకిచ్చే సలహా ఏమిటంటే ఏమున్నా లేకున్నా దేవునికి స్తోత్రము అంటూ దేవుని స్తుతించాలి. ఆయన లేనివికూడ ఉన్నట్లు చేస్తాడు నీ అవసరములన్నీ తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తు మహిమలో తీర్చబడతాయి. భర్త తిడుతున్నాడు అంటే దేవా స్తోత్రము అను, భర్త ఉన్నందుకే తిడుతున్నాడు ఎంతమంది స్త్రీలు భర్తలను కోల్పోయారు? పిల్లలు అల్లరి చేస్తుంటే దేవుని స్తుతించు. పిల్లలు లేనివారు ఎంత మంది ఉన్నారు? నీకు ఉన్నదానినిబట్టి దేవుని స్తుతిస్తే లేనివి ఆయన అనుగ్రహిస్తాడు. నీ నాలుకతో నీవు ఏమీ చేయలేవు. నీ నోటిని నీ నాలుకను అదుపులో పెట్టుకోవాలి.

నాకు ఒక స్నేహితురాలు ఉంది. ఆమె భర్త దుబాయ్‌లో పని చేస్తాడు. వారికి ముగ్గురు పిల్లలు. ముగ్గురు పిల్లలుకూడా మెంటల్లీ రిటార్డెడ్ అయినా కానీ వారికి ఎంతో ఖరీదైన బట్టలు ధరింపజేస్తారు. ముగ్గురుకూడ అంగవైకల్యముతో పుట్టారు అయినా ఏనాడు వారి తల్లిదండ్రులు విసుకు చెందలేదు. ముగ్గురు తలొక మూల కూర్చుంటారు. వారు అల్లరి చేయమన్నా చేయరు. తల్లిదండ్రులు ఎంతో ఓపికతో వారికి పరిచర్య చేస్తారు. పిల్లలకొరకు ప్రార్థన చేయాలి. క్రమ శిక్షణలో పెంచాలి. దేవునియందు భయభక్తులు నేర్పించాలి. కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలను ఎడా పెడా కొట్టేస్తారు. ఇంట్లో ఉన్న చికాకులన్నీ పిల్లలమీద చూపిస్తారు. దయచేసి ఆలాగు చేయకండి. వారి లేతమనస్సును గాయపరచకండి. ప్రేమతో వారిని జయించండి. పిల్లలకు కోపము రేపకూడదు అని దేవుని వాక్యములో ఉంది.

దేవుని బిడ్డలు ఇలాంటి తప్పులు చేయకూడదు. నీ చింత చికాకులన్నీ దేవునికి అప్పగించాలి. నీ వ్యాజ్యెములన్నీ దేవునికి తెలియజేసి నీవు మౌనముగా ఉండి దేవుని నమ్ముకొనుటవలన నీకు బలము కలుగుతుంది.

**"నా ప్రాణము దేవుని నమ్ముకొని మౌనముగా ఉన్నది. ఆయనవలన నాకు రక్షణ కలుగును. ఆయనే నా ఆశ్రయదుర్గము ఆయనే నా రక్షణకర్త ఎత్తయిన నా కోట ఆయనే, నేను అంతగా కదిలింపబడను."**

– కీర్తనలు 62–1,2

**"నా ప్రాణమా, దేవుని నమ్ముకొని మౌనముగా నుండుము ఆయన వలననే నాకు నిరీక్షణ కలుగుచున్నది. ఆయనే నా ఆశ్రయదుర్గము. నా రక్షణాధారము నా ఎత్తయిన కోట ఆయనే, నేను కదిలింపబడను."**

– కీర్తనలు 62:5,6

## 158. నన్ను ఘనపరచువారిని నేను ఘనపరచుదును.

– 1 సమూయేలు 2:30

**"నీ యింటివారును నీ పితరుని యింటివారును నా సన్నిధిని యాజకత్వము జరిగించుదురని యెహోవా ఆజ్ఞ యిచ్చియున్నను ఇప్పుడు అది నా మనస్సునకు కేవలము ప్రతికూలమాయెనని ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా సెలవిచ్చుచున్నాడు. కావున యెహోవా వాక్కు ఏదనగా – నన్ను ఘనపరచువారిని నేను ఘనపరచుదును నన్ను తృణీకరించువారు తృణీకారమొందుదురు."** – 1 సమూయేలు 2:30. నన్ను ఘనపరచువారిని నేను ఘనపరచుదుననే వాగ్దానము ఎంతో ప్రాముఖ్యమైనది. దీనిని మీరెంతో శ్రద్ధగా పాటించాలి. దేవుని నియమాలు మార్పులేనివి. వాటిని పాటిస్తే నీకు వాటి ఫలము లభిస్తుంది. దేవుని ఘనపరచువారిని దేవుడు ఘనపరుస్తాడు. ప్రభువు సిలువమరణముకు ముందు ప్రభువును మోయుటకు ఒక గాడిద ఎన్నిక చేయబడింది. ప్రభువును మోసినందుకు ఆ గాడిదకు లభించిన ధన్యత ఇంతంతకాదు. గాడిదను అందరు అసహ్యించుకొంటారు గాని ఈ గాడిద ప్రభువును మోస్తూ యెరుషలేము ఆలయమునకు వస్తున్నప్పుడు జనులు దారిపొడుగున పట్టు బట్టలు, పై వస్త్రములు పరచారు, కొబ్బరి మట్టలు ఖర్జూరపు మట్టలు పట్టుకొని స్వాగతం

పలికారు; హోసన్న – హోసన్న! దావీదు కుమారునికి జయము జయమని కేకలు వేశారు. గాడిద పట్టు బట్టలమీద అడుగులు వేస్తూ వెళ్లిపోయింది. ప్రభువులేకుండా ఆ మార్గాన గాడిద వస్తే ఎవరైనా లక్ష్యపెట్టేవారా? రాళ్లతో కొడతారు. నీవు ప్రభువును సేవించినా, ప్రభువుకొరకు జీవించినా, ఈలోకంలో ప్రభువును మోస్తూ లోకానికి చూపించినా నీకు ఘనత తప్పదు. నేనొక కూడికలో ప్రసంగించుటకు వెళ్లినప్పుడు వారు నన్ను ఎంతో ఘనంగా వేదిక మీదికి ఆహ్వానించారు. శ్రద్ధగా వాక్యము విన్నారు. తర్వాత నాతో వచ్చిన ఇరవైమందికి ఇరవై చీరలు పంచిపెట్టారు. చాలా ఆశ్చర్యము. నాకెప్పుడూ అటువంటి అనుభవము కలుగలేదు. నేను వాక్యపరిచర్యకు వెళ్లినప్పుడు నన్ను సన్మానిస్తారు కాని ఆరోజు నాతో వచ్చిన వారినికూడా ఈలాగు గౌరవించాలని వారికి ప్రేరణ కలిగిందట.

దేవుని ఏలాగు ఘనపరచాలి. సాధారణముగా ఒక మనిషిని ఘనపరచాలంటే వారికి ఒక పూల దండ వేస్తాము, శాలువా కప్పుతాము, పుష్పగుచ్ఛము ఇచ్చి సన్మానిస్తాము. కాని దేవుని ఘనపరచే విధానాలు చాలా వ్యత్యాసముగా ఉంటాయి. నీవు పరిశుద్ధ గ్రంథము పట్టుకొని పరిశుద్ధాలయమునకు వస్తే నీవు దేవుని ఘనపంచుచున్నట్లు. ఆలాగే దేవుని ఇవ్వడము ఘనత. దశమ భాగము దేవుని సొమ్ము. దేవుడు చేసిన కార్యములు సంఘముయెదుట వివరిస్తే దేవునికి ఘనత. పాటపాడి ఆరాధిస్తే దేవునికి ఘనత. సేవలు అందించుట, సువార్త ప్రకటించుట, పేద బీదవారిని ప్రభువు నామములో కటాక్షించుట, ప్రభువు కార్యాల్లో పూచీ తీసికొని బాధ్యత వహిస్తూ సేవలో తోడ్పడుటద్వారా నీవు దేవుని ఘనపరచగలవు. చేతులెత్తి హల్లెలూయా చెప్పుట మాత్రము కాక నీ జీవితముద్వారా దేవునికి ఘనత, మహిమ, ప్రభావము కలగాలి.

జీవితములో సాక్ష్యములేకుంటే నీద్వారా దేవునికి ఎటువంటి మహిమ కలుగదు. దేవుని నామము అన్యజనుల మధ్య తృణీకరింపబడుతుంది. వారు దేవుని తృణీకరించినందున వారు తృణీకారము పొందుతారు. దేవుని నియమాలు ఎంతో సరియైనవి. దేవుని మాటలు స్వచ్ఛమైనవి, పవిత్రమైనవి, మట్టి మూసలో ఏడుమార్లు కరిగించిన వెండి బంగారముతో సమానము. ఈ వాగ్దానము మన హృదయాల్లో ముద్రింపబడాలి. ఆదివారము ఆరాధన దినం, ఆ రోజు సాయంత్రము వివాహ ఆహ్వానముంది; ఘనమైన విందు; ఆరోజు బంధుమిత్రువులనందరిని కలిసికొనవచ్చు; అక్కడికివెళ్తే నీకు గౌరవము లభిస్తుందని యెరిగినా నీవు దేవుని ఆరాధించుటకు ఆ ఆహ్వానము విడిచి ఆలయానికి వచ్చి ఆయనను ఆరాధిస్తే నీవు దేవుని ఘనపరచినట్లు. నీవు మొట్టమొదట దేవుని రాజ్యాన్ని నీతిని వెదకితే దేవుడు నీకు కావలసినవన్నీ అనుగ్రహిస్తాడు. దేవుని ఆరాధించే దినము నీవు ఇంటి దగ్గరే కూర్చుంటే నిన్ను దారిద్ర్యము వెంబడిస్తుంది. అవకాశాలు అందరికీ రావు. వచ్చిన అవకాశాలను నీవు తృణీకరిస్తే నీ అంతము దిక్కులేని దరిద్రునిగా, దీనునిగా ఉంటుంది. నీవద్దకు వాక్యము వచ్చినప్పుడు నీవు దానిని స్వీకరించి ఘనపరచాలి. దేవుని వాక్యము దేవుని నామముకన్నా గొప్పది. వాక్యమే దేవుడు. వాక్యము పట్టుకొని వెళ్లువానికి ఘనత లభిస్తుంది. నేను నా సేవా జీవితంలో ప్రతినిత్యము దేవుని వాక్యమును ఘనపరుస్తూ వచ్చాను. దేవుడు నన్ను అద్భుతముగా ఘనపరచాడు.

నేను నా సొంత జ్ఞానంతో బ్యాంక్ ఉద్యోగము చేస్తున్నప్పుడు నాకు ఇంత జ్ఞానము లభించలేదు. నాక్రింద ఉన్న 30 మంది శుభోదయం చెప్పేవారు గాని ఇప్పుడు నన్ను ప్రేమతో స్వీకరించి ఘనపరచేవారు భూలోకమంతటా ఉన్నారు. నేను దేవుని ఎక్కువగా ఘపరచాను; ఎక్కువగా ఘనతపొందాను. ఐదుగురు సంతానంలో నేను దేవుని ఎక్కువగా ప్రేమించి దివారాత్రము ఆయనను సేవించాను. నీవు దేవుని ఎంతగా ఘనపరిస్తే అంతగా పేరు, ఖ్యాతి నొందుతావు. వాల్ పోస్టర్లు విజిటింగ్ కార్డులు ముద్రించుకొనుట, స్వంత ప్రయత్నాలద్వారా నీకు పేరు రాదు. ఘనత దేవునికి చెందినది; దేవుని యొద్దనుండే ఘనత కలుగుతుంది. నీ జీవితము ద్వారా, ఇతరులు నిద్రిస్తున్న సమయంలో నీవు ప్రార్థించుటద్వారా, దేవుని వాక్యాన్ని గైకొనుటద్వారా ఘనత నొందుతావు; తరతరములు దీవింపబడతావు. నిన్ను దేవుడు ఏవిధంగా దీవిస్తాడో, ఏ బహుమానము నీకొరకు సిద్ధపరచాడో నీకు తెలియదు.

నేను సేవ ఆరంభించిన తొమ్మిది సంవత్సరాలకు వెస్లీ సంఘాలన్నీ కలిసి వాక్యపరిచర్య నిమిత్తము నన్ను కడపకు ఆహ్వానించారు. నేను రైలులో దీర్ఘ ప్రయాణం చేసి వెళ్లాను. నేను అక్కడ దిగి చిరునామా వెతుక్కొని వెళ్లాలనుకొన్నాను. గాని రైలు ఆగడమే ఆలస్యం, వారు బ్యాండ్ బాజాతో వచ్చారు. బ్యాండ్ బాజాతో దేవుని సేవకులను స్వీకరించడము నేనెక్కడా చూడలేదు. అక్కడినుండి వెళ్లి మందిరములో అడుగుపెడుతున్నకొలది రెడ్ కార్పెట్ పరుస్తూ వెళ్లారు. దేవుని ఘనపరచుట లాభకరం; యెహోవా ఆశీర్వాదము ఐశ్వర్యము. కావున దేవుని ఘనపరుచుటకు ఎప్పుడూ వెనుకాడకూడదు. పాపము చేయకుండా పరిశుద్ధమైన జీవితము జీవించడం దేవుని ఘనపరచుట. మనుష్యులు పాపముచేయుటకు నిన్ను ప్రోత్సహించి నప్పుడు నీవు కాదని చెప్పుట ఘనపరచుట. కావున నీవు నీ మార్గములో దేవుని ఆనుకొని నడుస్తూ దేవుని ఘనపరచాలి; అప్పుడు దేవుడు నిన్ను ఘనపరుస్తాడు.

## 159. అన్యజనులందరును మిమ్మును ధన్యులందురు.

– మలాకీ 3:12

దేవుడు తన ప్రజలకు ఇచ్చిన వాగ్దానము ఇది. దేవుడు అన్యజనులు మనలను ధన్యులనే అవకాశాలు ఇస్తాడు. అయితే ఎప్పుడు? దానికి ముందు కొన్ని షరతులు, నియమాలు ఉన్నవి. **"మీ పితరులనాటనుండి మీరు నా కట్టడలను గైకొనక వాటిని త్రోసివేసితిరి; అయితే మీరు నాతట్టు తిరిగినయెడల నేను మీతట్టు తిరుగుదునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవియ్యగా – మేము దేనివిషయములో తిరుగుదుమని మీరందురు. మానవవుడు దేవునియొద్ద దొంగిలునా? అయితే మీరు నాయొద్ద దొంగిలితిరి; దేనివిషయములో మేము నీయొద్ద దొంగిలితిమని మీరందురు. పదియవ భాగమును ప్రతిష్ఠితార్పణలను ఇయ్యక దొంగిలితిరి. ఈ జనులందరును నాయొద్ద దొంగిలుచునే యున్నారు, మీరు శాపగ్రస్తులై యున్నారు. నా మందిరములో ఆహారముండునట్లు పదియవభాగమంతయు మీరు నా మందిరపు నిధిలోనికి తీసికొనిరండి; దీని చేసి మీరు నన్ను శోధించినయెడల నేను ఆకాశపువాకిండ్లను విప్పి, పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదనని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు. మీ పంటను తినివేయు పురుగులను నేను గద్దించెదను, అవి మీ భూమిపంటను నాశనముచేయవు, మీ ద్రాక్షచెట్లు అకాలఫలములను రాల్పకయుండునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు. అప్పుడు ఆనందకరమైన దేశములో మీరు నివసింతురు గనుక అన్యజనులందరును మిమ్మును ధన్యులందురని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు."** – మలాకీ 3:7–12. అన్యజనులందరు మిమ్మును ధన్యులనాలంటే మీరు ఈ నియమాలన్నీ పాటించాలి. దొంగలు దేవుని వాగ్దానములకు వారసులౌతారా? అయితే దొంగలు ఎవరు? దేవుని సొమ్ము దోచుకొనేవారా? అవును. దేవుడు నీకు ఆరోగ్యము, ఉద్యోగము, శక్తి, అన్నవస్త్రములు అనుగ్రహించాడు. దేవుని సెలవుచేత నీవు ఆహారము మ్రింగి శక్తి పొందుతున్నావు. దేవుడు నీకు ఊపిరి, జీవమునిచ్చి నిలబెట్టి నెలనెల జీతము అనుగ్రహించి దాంట్లో 90 శాతం వాడుకొని 10 శాతం మందిరానికి ఇవ్వమంటే నీవు ఆ పది శాతముకూడా వాడుకొంటే నీవు దేవునియొద్ద దొంగిలినట్టే. కాబట్టి నీ జీవితము బాగుపడుటలేదు. నీ పంటను పురుగులు

తినివేస్తున్నాయి. నీ కష్టార్జితము చిల్లుబడిన సంచిలో వేస్తున్నావు గనుక అది నిలచుటలేదు. లక్షలు, వేలు కూడబెట్టి హాస్పిటల్స్‌కు, కోర్టులకు, పోలీస్‌వారికి కడుతున్నాయి. నీ పంటను పురుగులు తినివేస్తున్నాయి. నీవు దేవుని నియమాలు పాటించుటలేదు గనుక నీ పంట కాపాడబడుట లేదు; నీకు సంతోషము సమృద్ధి లభించుటలేదు. నీవు నీ చేతుల కష్టార్జితమును అనుభవించలేకపోతున్నావు. నీకు సమస్తము ఉన్నా అనుభవించలేక యున్నావు. నీయెదుట అనేక ఆహారపదార్థములు ఉన్నా నీ నోరు కట్టివేయబడింది. వట్టి రొట్టెముక్క మాత్రము తినాలని నీ ఆరోగ్యాన్ని పరిరక్షించే వైద్యులంటున్నారు. నీవు దేవునితట్టు తిరిగితే దేవుడు నీతట్టు తిరుగుతాడు, నీ పంటను దేహమును పాడుచేసే పురుగులను గద్దిస్తాడు. అప్పుడు నీకు సంతోషము, మేలు కలుగుతుంది. నీ పిల్లలు నీ చుట్టు ఒలీవమొక్కలవలె ఉంటారు. నీ లోగిట నీ భార్య ఫలించు ద్రాక్షావల్లివలె ఉంటుంది; అన్యజనులందరు నిన్ను ధన్యులంటారు. దేవుని నియమాలు పాటించకుంటే దేవుడు నీకేలాగు తోడుంటాడు? భక్తులు నీకొరకు ప్రార్థిస్తే దేవుని కృప, కనికరములు దొరుకుతాయేమో గాని నీ జీవితము బాగుపడాలంటే నీవు దేవుడు నియమించిన నియమాలు పాటించాలి. అవి నీ త్రోవకు వెలుగునిస్తాయి. అమ్మా – నా పిల్లలకొరకు, నా భార్యకొరకు ప్రార్థన చేయి అని కొందరు పురుషులు అడుగుతారు. వారి త్రాగుడు అలవాటు, వేషధారణ అలాగే ఉంచుకొని చీకటిమయమైన బ్రతుకులో దేవుని కృప కావాలని, దేవుడు సహాయము చేయాలని ఆశిస్తారు. కాని దేవుని నియమాలు ఏవీ పాటించరు. దేవుడు ఒకతనికి కృపచూపి పోగొట్టుకొనిన ఉద్యోగము తిరిగి దయచేశాడు. అయినా అతను తిరిగి త్రాగుచున్నాడు. దేవుడు అతని ఎలా సహాయము చేస్తాడు? అతని దేహము కుటుంబము ఏలాగు బాగుపడుతుంది. దేవుడు కనికరించినా ఆ కనికరమును, దేవుని మహదైశ్వర్యమును గుర్తించలేకపోతున్నాడు. ఆలాగుచేస్తే అన్యజనులు నిన్నుబట్టి దేవుని నామమును అవమానపరుస్తారు ఇప్పుడు కొందరు క్రైస్తవులకు ఇల్లు అద్దెకు ఇవ్వడము లేదు. ఇది ఎంత సిగ్గుచేటు. క్రైస్తవులు అంటే ఇల్లు తెరవాలి. దేవుడు ఇత్తడి తలుపులు, ఇనుప గడియలు విరగొట్టుతాడు. కాని కొందరు క్రైస్తవుల పేరు చెడిపోయింది బైబిల్ చేతపట్టుకొని అసత్యాలు దొంగతనాలు మోసాలు కపటము నటన వేషధారణ వీరిని చూసి మనుష్యులకు చులకనైపోయింది. వీరి బ్రతుకుల ద్వారా దేవునికి ఏమీ మహిమ కలుగుటలేదు. మందిరంలో భక్తి నటిస్తూ ఇంట్లో అంతా కలహాలే ఛీ! వీరి జోలికే పోవద్దు అంటారు. అన్యజనులందరు నిన్ను చూసి దేవుని మహిమపరచాలంటే నీవు దేవుని నియమాలు పాటించాలి.

యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ సంఘముద్వారా దేవుడు మహిమ పరచబడుతున్నాడు. అనేకమార్లు ఆరాధన సమయంలో వర్షమును ఆపి దేవుడు మహిమపరచబడ్డాడు. ఒకసారి ఆరాధనకు ముందు గొప్ప వర్షము, మెరుపులవలన ఆ కూడిక జరుగుతుందా? లేదా? అనుకొన్నాము ఆలయము చుట్టుండే ప్రజలు కుర్చీల్లో కూర్చొని టి.వి.ల్లో చూస్తూ కనిపెడుతున్నారట. ఎప్పుడూ వీరు ప్రార్థించినప్పుడు వర్షము ఆగిపోతుంది కదా? ఇప్పుడు ఏమౌతుందో చూద్దామని గమనిస్తున్నారట. వారు వచ్చి చెప్పారు – మీరు వచ్చేలోపు వర్షము ఆగుతుందా? నిజంగా ఈయన దేవుడా? అని కనిపెట్టాము. సరిగ్గా మీరు వచ్చి వాక్యము అందించే సమయానికి వర్షము ఆగింది? కరెంటు వచ్చింది అన్నారు. దేవునికే సమస్త మహిమ కలుగును గాక. ఆయన మన తల ఎత్తువాడు. దేవుడు అన్యజనులముందు నీ తల యెత్తాలంటే నీవు ఆయన మాట వినాలి. నీవు అన్యజనులముందు దేవుని ఘనపరిస్తే వారి ముందు దేవుడు నిన్ను ఘనపరుస్తాడు. దేవుని ఘనపరిస్తే దేవుడు నిన్ను తక్కువ చేస్తాడా? ఆరాధన జరుగకుండా చేస్తాడా? ఎన్నడూ ఆలాగు చేయడు. ఆరోజు ఆరాధన ఎంతో వైభవముగా జరిగింది. వందలమంది విశ్వాసులు – మేము యు.పి.ఎఫ్.కు వెళ్తాము; వర్షము ఆగుతుంది; అమ్మగారు వాక్యము చెబుతారు; మేము వాక్యము అందుకొని ఇంటికి వెళ్తామని వచ్చారు; వారు బహుగా ఆశీర్వదింపబడ్డారు. ఆ కూడిక అనంతరం చుట్టు ఉన్నవారు పది మంది నావద్ద ప్రార్థనకు వచ్చారు. ఒకతను – అమ్మా, నేను చూశాను, నేను బట్టలు అమ్ముకొంటున్నాను వెంటనే వర్షము ఆగి కరెంటు రాగానే నాకు వణుకు పుట్టి వెంటనే దుకాణం షట్టర్ వేసి మందిరానికి వచ్చానని చెప్పాడు. గొప్పదేవుడు మనకు ఉన్నాడు. అన్యజనులందరు నిన్ను చూసి ధన్యుడవు అనాలి. ఈ రోజు అన్యజనులు నిన్నుచూసి ఏమంటున్నారు? ఒక్కసారి స్వపరీక్ష చేసికో! అన్యజనులు – ఎప్పుడూ గుడికి పోతుంది; ఈమె జీవితములో ఏమీ మార్పులేదు; ప్రవర్తన సరిగ్గాలేదని నీగూర్చి చెప్పవద్దు. నీకు ఒక క్రమము, పద్ధతి, అలవాటు, ప్రార్థన జీవితము ఉండాలి. నీవు పరిశుద్ధాలయమును ప్రేమించాలి; దేవుని నియమాలు పాటించాలి. అప్పుడు అన్యజనులు నీకు భయపడతారు. నీవు అన్యజనులకు వెలుగుగా ఉంటావు. వారు నీలో దేవుని చూడాలి.

కొందరు శ్రమలో దేవుడిని తూలనాడుతారు. అన్యజనులయొద్దకు వెళ్లి వారి బాధలు చెప్పుకొంటారు. అది చాలా తెలివితక్కువ. మేము చాలా కష్టాల్లో ఉన్నాము, కష్టాలనుండి గట్టెక్కలేకపోతున్నాము; మీకు వీలైతే రూ॥ 5,000/– ఇవ్వండి అని అన్యుల దగ్గర వెళ్లి చేయిచాపుతారు. నీవు ఆ చేతులను దేవుని దగ్గర చాపాలి. దేవుడు చేసేకార్యాలు గొప్పవి. దేవుడు ఆశ్చర్యంగా ఉరుముధ్వని చేస్తాడు; గ్రహించలేని గొప్పకార్యములు చేస్తాడు. నేను సేవ ఆరంభములో అవసరతలు కలిగినప్పుడు ఒక మార్వాడి దగ్గర డబ్బు తీసికొనివచ్చి వాడేదాన్ని. ఎందుకంటే నేను సేవలో ఎవ్వరిని డబ్బులు అడగను. కాని దేవుడు నాతో ఖచ్చితముగా మాట్లాడాడు. నేను నిన్ను సేవకు పిలిచాను గనుక నేనే నీకు సహాయము చేస్తాను; నీవు అన్యులు దగ్గర వడ్డీకి డబ్బులు తీసికోనవసరము లేదన్నాడు. నేను దేవుని నియమానికి లోబడి అది నిలిపివేశాను. దేవా, నాకు ఈ అవసరతకొరకు ఇంత మొత్తము కావాలని అడుగుతాను. అంత వచ్చేస్తుంది. ఆయన శ్రీమంతుడు. నీవు పిలిస్తే పలుకుతాడు. ❁



# దేవుని వెయ్యి ఆదేశములు

ధారావాహిక

## 225. "అందరిని సన్మానించుడి, సహోదరులను ప్రేమించుడి, దేవునికి భయపడుడి, రాజును సన్మానించుడి."

– 1 పేతురు 2:17

విశ్వాసి అందరిని సన్మానించాలి. పేతురు విశ్వాసికి ఈ పత్రిక వ్రాసేటప్పుడు ఆ దేశాన్ని నీరో అనే భయంకరమైన చక్రవర్తి పరిపాలిస్తున్నాడు. అతను ప్రజలను చాలా బాధించేవాడు. ముఖ్యంగా యేసుప్రభువునందు విశ్వాసముంచినవారి పట్ల చాలా కఠినంగా ప్రవర్తించేవాడు. అయినా రాజును సన్మానించాలని పేతురు విశ్వాసులకు చెబుతున్నాడు. శాంతముగలవారై దేవుని దృష్టికి నిష్కళంకులుగా కనబడునట్లు విశ్వాసి జాగ్రత్తపడాలని సలహా ఇస్తున్నాడు. అందరిని సన్మానించుట సాధ్యమా? గొప్పవారిని సన్మానిస్తాము కాని బీదవారిని సన్మానిస్తారా? విశ్వాసి బీద, గొప్ప, చిన్న, పెద్ద, కులమత భేదాలు పాటించకూడదు. ప్రభువు ప్రేమతో ప్రతి ఒక్కరిని సన్మానించాలి. నీవు ప్రభువు స్వభావాన్ని కలిగి ఉండాలని దీని అర్థము.

సంఘం అంటే క్రీస్తు శరీరము. దానికి శిరస్సు యేసుప్రభువు అయినప్పుడు నీవు తోటి విశ్వాసితో ఏ విధంగా మెలగాలి? కొందరిని ఒకలాగా, మరికొందరిని మరోలాగా చూడడం దేవునికి ఇష్టము కాదు. పేదవారిని లెక్కబెట్టకుండా గొప్పవారికి కుర్చీలు వేయడం దేవుని దృష్టిలో సరియైనది కాదు. అందరిని సన్మానించాలంటే నీవు జ్ఞానాన్ని పొందాలి. సహోదరులను ప్రేమించాలి. నీవు ఎన్ని దైవకార్యములు చేసినా ప్రేమ కలిగియుండకుంటే అంతా వ్యర్థమే. దేవుడు ప్రేమాస్వరూపి. నీవు దేవుని ప్రేమ కలిగియుండాలి. ఎవరినీ చిన్నచూపు చూడడం, తృణీకరించడం, విసుక్కోవడం వంటివి చేయకూడదు. ఎల్లవేళలా దేవునికి భయపడాలి. దేవునియందు భయం కలిగియుంటే అది ఐశ్వర్యము. దేవుని భయంవలన నీకు గొప్ప మేలు కలుగుతుంది. నీలో దేవుని భయం ఉంటే నీవు చెడుతనాన్ని విసర్జిస్తావు. దేవుని ఉగ్రత అవిధేయులమీదకు వస్తుంది. కావున నీవు దేవునికి భయపడాలి. నీవు నీకు కనబడే తోటి మనుష్యులకు భయపడుతున్నావు. కాని నీకు కనబడని దేవుడు అగ్ని జ్వాలలవంటి నేత్రాలతో ప్రతిక్షణం నిన్ను పరిశీలిస్తున్నాడు. యోబు న్యాయవంతుడు, యథార్థవంతుడు, చెడుతనమును విసర్జించినవాడు, దేవునియందు భయభక్తులు కలిగినవాడు. నీవు అలాంటి సాక్ష్యాన్ని కలిగియుండాలి; నీ దర్శనాన్ని కాపాడుకోవాలి; పరిశుద్ధతను పాటించాలి; దైవ భయంతో ముందుకు సాగాలి. రాజును సన్మానించాలంటే ప్రతి అధికారానికి లోబడాలని అర్థము. ప్రతి అధికారం దేవుని యొద్దనుండే వస్తుంది. కావున ముష్కరులైన యాజమానులకుకూడా లోబడాలి. ప్రభువునందు ప్రతి అధికారమునకు లోబడడం, రాజును సన్మానించడంవలన మనకు నెమ్మది, సమాధానం, సంతోషం లభిస్తుంది. మరియు దేవుని చిత్తమును నెరవేర్చుటకు నీవు దేవుని సహాయమును పొందుతావు.

## 226. "సహోదరప్రేమ నిలువరముగా ఉండనీయుడి ఆతిథ్యము చేయ మరవకుడి."

– హెబ్రీ 13:1

**"సహోదరప్రేమ నిలువరముగా ఉండనీయుడి ఆతిథ్యము చేయ మరవకుడి; దానివలన కొందరు ఎరుగకయే దేవదూతలకు ఆతిథ్యము చేసిరి."** – హెబ్రీ 13:1. ("పరిశుద్ధ గ్రంథము విశ్వాసికి ప్రేమగురించి అనేక కార్యములను బయల్పరుస్తుంది.) **విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ యీ మూడును నిలుచును; వీటిలో శ్రేష్ఠమైనది ప్రేమయే."** – 1 కొరింథీ. 13:13 సహోదరప్రేమ కలిగి ఉండాలని వాక్యము తెలియజేస్తుంది. విశ్వాసి ఎల్లప్పుడు ఈ సహోదరప్రేమ సమృద్ధిగా కలిగి ఉండాలి. ఇతరులను ప్రేమించాలి. దేవుడు మోషేకు సెలవిచ్చిన 10 ఆజ్ఞల సారాంశము యేసుప్రభువు తన శిష్యులకు ఇచ్చిన 2 ప్రాముఖ్యమైన ఆజ్ఞలల్లో ఇమిడి ఉంది. అందులో మొదటిది నీ పూర్ణహృదయముతో, పూర్ణబలముతో, పూర్ణవివేకముతో నీ దేవుడైన ప్రభువును ప్రేమించాలి. రెండవది, నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమించాలి. **"అందుకు యేసు–ప్రధానమైనది ఏదనగా– ఓ ఇశ్రాయేలూ, వినుము, మన దేవుడైన ప్రభువు అద్వితీయ ప్రభువు. నీవు నీ పూర్ణహృదయముతోను, నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణవివేకముతోను, నీ పూర్ణబలముతోను, నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననునది ప్రధానమైన ఆజ్ఞ. రెండవది, నీవు నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమింపవలెననునది రెండవ ఆజ్ఞ; వీటికంటె ముఖ్యమైన ఆజ్ఞ మరేదియు లేదని అతనితో చెప్పెను."** – మార్కు 12:29–31. క్రైస్తవత్వములో ఉండే గొప్పకార్యము ప్రేమకలిగి నడుచుకోవడము. ఇది యేసుప్రభువు చూపిన గొప్ప మాదిరి. ప్రేమ కలిగి ఉండడము మాత్రమే కాదు ఆతిథ్యం ఇవ్వడముకూడా మరచిపోవద్దు. తోటి విశ్వాసులకు గాని, దేవుని పేరట వచ్చే వ్యక్తులకు గాని విశ్వాసి ఆతిథ్యం ఇవ్వడం మరవకూడదు. ఆతిథ్యం ఇవ్వడంలోకూడ నీవు చాలా జాగ్రత్త కలిగి ఉండాలి. ఆతిథ్యము ఇవ్వాలి అని చెప్పి కనబడే ప్రతివారికి ఆతిథ్యం ఇవ్వడం తెలివి తక్కువ పని. పరిశుద్ధ గ్రంథం అలా చెప్పడము లేదు. ఆతిథ్యం ఇవ్వడములో నీవు వివేచన కలిగి ఉండడం ఎంతో అవసరము. దేవుడు వివేచనవరం అనుగ్రహించాలని ప్రార్థించాలి. పరిశుద్ధాత్మతో నింపబడినవారికి అన్ని విషయాలు తెలుస్తాయి. ఎవర్ని దగ్గరకు చేర్చుకోవాలి? ఎవరితో జాగ్రత్తగా ఉండాలి? ఇలాంటివన్నీ పరిశుద్ధాత్మ దేవుడు నీకు బోధిస్తాడు. దేవునిచేత ఏర్పరచబడినవారికి, అభిషిక్తులకు, దైవజనులకు, దేవుని సేవ చేసేవారికి, నీ రక్తసంబంధులకు, కుటుంబములో ఉండేవారికి, యథార్థంగా ఉండేవారిని దగ్గరకు చేర్చుకొని ఆతిథ్యము ఇవ్వడము, వారికి పరిచర్య చేయడంలో నీవు తప్పక ఆశీర్వాదములు పొందుతావు. కావున ఆతిథ్యము ఇవ్వడములోకూడా నీవు జాగ్రత్త పాటించాలి. పరిశుద్ధ గ్రంథములో ఇలా ఉందని చెప్పి జ్ఞానహీనులుగా ఉండి కొందరు దొంగలకు, నష్టము కలిగించేవారికికూడా ఆతిథ్యం ఇచ్చి మోసపోతారు. నీవు అలా ఉండకూడదు.

ఆదికాండము 18వ అధ్యాయములో అబ్రాహాము దేవదూతలకు ఆతిథ్యం ఇచ్చాడు. ముగ్గురు దేవదూతలు మనుష్యుల రూపములో తన ఇంటికి వచ్చినప్పుడు అబ్రాహాము రొట్టెలు చేయించి పశువును వధించి మాంసము వండించి చక్కని ఆహారము సిద్ధపరచి ఆతిథ్యం ఇచ్చాడు. వారు ఆ ఆతిథ్యం స్వీకరించి ఆశీర్వచనము పలికారు. అబ్రాహాము అనేక సంవత్సరాలుగా సంతానం లేకుండా ఉన్నాడు. అప్పుడు ఆ దేవదూత నోటినుండి చక్కని ఆశీర్వాదం వచ్చింది. **"అందుకాయన – మీదటికి ఈ కాలమున నీయొద్దకు నిశ్చయముగా మరల వచ్చెదను. అప్పుడు నీ భార్యయైన శారాకు ఒక కుమారుడు కలుగునని చెప్పెను."** – ఆదికాం. 18:10

మరొక సంవత్సరము మేము వచ్చేలోగా నీ భార్యయైన శారా గర్భం ధరించి కుమారుని కంటుంది. అంటే వారు ఆ దీవెనను నమ్మలేదు. అబ్రాహాము, శారా బహుకాలము గడచిన వృద్ధులు, మృతతుల్యమైన దేహము అబ్రాహాముది; స్త్రీ ధర్మము నిలిచిపోయినది శారా. ఆ శారా ఎలా ప్రసవిస్తుందని వారి అనుమానం వ్యక్తము చేసినప్పుడు వారు ఇలా అన్నారు. **"యెహోవాకు అసాధ్యమైనది ఏదైననున్నదా? మీదటికి ఈ కాలమున నిర్ణయకాలమందు నీయొద్దకు తిరిగి వచ్చెదను. అప్పుడు శారాకు కుమారుడు కలుగుననెను."** – ఆదికాం. 18:14. దేవునికి అసాధ్యమైనది ఏదియు లేదు. అబ్రాహాము ఇంటికివచ్చిన అతిథులు దీవెన పలికారు. ఆది నెరవేరింది అలాగు వారికి తెలియకుండానే వారు దేవదూతలకు ఆతిథ్యం ఇచ్చి ఆశీర్వాదము పొందారు. వారు పలికినట్టే సంవత్సరము తిరిగేలోపు అబ్రాహాము, శారలకు ఇస్సాకు జన్మించాడు. ఆతిథ్యం ఇవ్వడం, ఇతరులకు పరిచర్య చేయడం చాలా ఉత్తమమైన కార్యం. ఎలీషా ఏలీయాకు పరిచర్య చేశాడు. ఏలీయా గొప్పదైవజనుడు. ఎలీషా ఏలీయాకు ఎప్పుడూ ఉపచారం చేసేవాడు. ఎలీషా ఏలీయా చేతులమీద నీళ్లుపోయుచు వచ్చినవాడు అని (2 రాజులు 3:11) వాక్యంలో చెప్పబడింది. ఎలీషా ఏలీయా దైవజనుడని గౌరవించి చేతులకు నీళ్లు పోయడం చేసేవాడు. ఎలీషా ఇలా ఒక దైవజనునికి పరిచర్య చేయడమువలన ఏమీ నష్టపోలేదు. ఏలీయాకున్న ఆత్మలో ఎలీషా 2 పాళ్ల ఆత్మను పొందాడు.

**"సణుగుకొనకుండ ఒకనికి ఒకడు ఆతిథ్యము చేయుడి. దేవుని నానావిధమైన కృపవిషయమై మంచి గృహనిర్వాహకులైయుండి, యొక్కొకడు కృపావరము పొందినకొలది యొకనికొకడు ఉపచారము చేయుడి. ఒకడు బోధించినయెడల దైవోక్తులను బోధించునట్టు బోధింపవలెను; ఒకడు ఉపచారము చేసినయెడల దేవుడు అనుగ్రహించు సామర్థ్యమునొంది చేయవలెను. ఇందువలన దేవుడు అన్నిటిలోను యేసుక్రీస్తుద్వారా మహిమపరచబడును. యుగయుగములు మహిమయు ప్రభావమును ఆయనకుండును గాక, ఆమేన్."** – 1 పేతురు 4:9-11

దేవుడు మనకు వరాలను పంచి ఇచ్చాడు. అందులో ఆతిథ్యము ఇవ్వడము ఒక వరము. గనుక సణుగుకొనకుండ ఒకనికి ఒకడు ఆతిథ్యము ఇవ్వాలి.

**"మిమ్మును చేర్చుకొనువాడు నన్ను చేర్చుకొనును; నన్ను చేర్చుకొనువాడు నన్ను పంపినవాని చేర్చుకొనును. ప్రవక్త అని ప్రవక్తను చేర్చుకొనువాడు ప్రవక్తఫలము పొందును; నీతిమంతుడని నీతిమంతుని చేర్చుకొనువాడు నీతిమంతుని ఫలము పొందును. మరియు శిష్యుడని యెవడు ఈ చిన్నవారిలో ఒకనికి గిన్నెడు చన్నీళ్లు మాత్రము త్రాగనిచ్చునో వాడు తన ఫలము పోగొట్టు కొనడని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను."** – మత్తయి 10:40-42. దేవుని పేరట వచ్చువానికి గ్లాసెడు చల్లనీళ్లు ఇచ్చినా నీకు ఫలము నిశ్చయము అని యేసుప్రభువే స్వయంగా చెప్పుచున్నాడు. గనుక నీవు సహోదర ప్రేమకలిగి ఉండాలి. మరియు ఆతిథ్యము చేయడము మరచిపోవద్దు.

## 227. "బంధకములోనున్న వారిని జ్ఞాపకము చేసికొనుడి." – హెబ్రీ 13:3

**"మీరును వారితోకూడ బంధింపబడినట్టు బంధకములోనున్నవారిని జ్ఞాపకము చేసికొనుడి. మీరును శరీరముతో ఉన్నారు గనుక కష్టముల ననుభవించుచున్నవారిని జ్ఞాపకము చేసికొనుడి."** – హెబ్రీ 13:2-3

చెరసాలలో ఉండేవారిని జ్ఞాపకము చేసికోవాలని ఈ ఆదేశముయొక్క అర్థము. చెరసాలలో ఉండేవారిని, కుటుంబములో ఉద్యోగ స్థలములో స్వాతంత్ర్యము లేకుండా అవస్థలు పడేవారిని జ్ఞాపకము చేసికోవాలి. బంధకాల్లో ఉండి బాధపడుతున్నవారిని దర్శించాలి వాక్యంతో బలపరచాలి. ఎందుకంటే దేవుని ఆరాధించుటకు, దేవుని వాక్యం వినడానికి వారికి స్వాతంత్ర్యం లేదు. ఎక్కడికీ వెళ్లడానికికూడా స్వాతంత్ర్యం లేదు. అయితే వాక్యము వారియొద్దకు చేర్చాలి. దేవుని బిడ్డలు, సేవకులు వారిని దర్శించి ప్రార్థించి దేవుని వాక్యము అందించాలి. ఇలా చేయడం ఎంతో అవసరము. దేవుని సేవలో చెరసాల పరిచర్య చాలా ప్రాముఖ్యమైనది.

**"నేను ఆకలిగొంటిని, మీరు నాకు భోజనము పెట్టితిరి; దప్పిగొంటిని, నాకు దాహమిచ్చితిరి; పరదేశినై యుంటిని నన్ను చేర్చుకొంటిరి; దిగంబరినై యుంటిని, నాకు బట్టలిచ్చితిరి; రోగినైయుంటిని, నన్ను చూడవచ్చితిరి; చెరసాలలో ఉంటిని నాయొద్దకు వచ్చితిరని చెప్పును అందుకు నీతిమంతులు– ప్రభువా, యెప్పుడు నీవు ఆకలిగొనియుండుట చూచి నీకాహారమిచ్చితిమి? నీవు దప్పిగొనియుండుట చూచి యెప్పుడు దాహమిచ్చితిమి? ఎప్పుడు పరదేశివై యుండుట చూచి నిన్ను చేర్చుకొంటిమి? దిగంబరివై యుండుట చూచి బట్టలిచ్చితిమి? ఎప్పుడు రోగివై యుండుటయైనను, చెరసాలలో ఉండుటయైనను, చూచి, నీయొద్దకు వచ్చితిమని ఆయనను అడిగెదరు. అందుకు రాజు – మిక్కిలి అల్పులైన యీ నా సహోదరులలో ఒకనికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని వారితో అనును."** – మత్తయి 25:35-40

మనము ఎన్నో కార్యాలు చేస్తాము. ఆకలిగొన్నవారికి ఆహారం పెడతాము, రోగులను దర్శిస్తాము. మనకు తెలియకుండానే పైన చెప్పబడినకార్యాలు చేస్తుంటాము. అలా చేయడంలో ఎన్నెన్నో ఆశీర్వాదాలు పొందుతాము. అలా ఇతరులకు సహాయము చేయడమును ప్రభువు ఎంతో ఇష్టపడుతున్నాడు. అలా సహాయము చేసినవారిని ఎంతగానో ప్రశంసిస్తున్నాడు. రోగులను దర్శించడం, వస్త్రహీనులకు వస్త్రాలివ్వడం, బంధకాల్లో ఉన్నవారిపై శ్రద్ధ కలిగి ఉండడంవలన నిశ్చయముగా వాటి ఫలము పొందుతారు. రెండు అంగీలుగలవాడు ఏమియులేనివానికి ఇవ్వాలనేది దేవుని ఆదేశము. కాని కొందరికి 100 అంగీలున్నా ఒక అంగీ ఇవ్వడానికి మనస్సు ఉండదు. వారికి పొందడమే తెలుసు ఇమ్ము – ఇమ్ము అనే ప్రార్థన చేస్తారు. **"పుచ్చుకొనుట కంటె ఇచ్చుట ధన్యము."** – అపొ.కా. 20:35. దేవుడు నిన్ను ఆశీర్వదించి నీకు ఎన్నో వస్త్రాలు, ఎంతో సమృద్ధిని ఇచ్చాడు. పేదవారు, వస్త్రహీనులు నీ దగ్గరికి వచ్చినప్పుడు నీవు సహాయము చేయాలి. చలికి వణికిపోతూ నీయొద్దకు వచ్చినప్పుడు వారి దేహాన్ని కప్పుకోవడానికి నీకు కలిగిన దానిలోనుండి కొంత ఇవ్వడమనేది చాలా శ్రేష్ఠము. **"అతడు–రెండు అంగీలుగలవాడు ఏమియు లేనివానికియ్యవలెననియు, ఆహారముగలవాడును అలాగే చేయవలెననియు వారితో చెప్పెను."** – లూకా 3:11

అలాగే పరదేశులను చేర్చుకోవాలి. చెరసాలలో ఉన్నవారిని దర్శించి వారి అవసరతలు తీర్చాలి. వారికొరకు ప్రార్థించాలి. వారిని జ్ఞాపకము చేసికొని వారి విడుదలను కోరుకోవాలి. దేవుడు బంధింపబడినవారిని విడిపించేవాడు. **"ఆయన బంధింపబడినవారిని విడిపించి వారిని వర్ధిల్లజేయువాడు."** – కీర్తనలు 68:6 ❀

### నూతన సంవత్సర క్యాలెండరు విడుదల

ఉ॥ 10 గం॥ల నుండి మ॥ 3 గం॥ల వరకు 2022 నవంబర్ 30న వి.ఎస్.టి. ఫంక్షన్ హాలు నందు యు.పి.ఎఫ్. ఆధ్వర్యంలో జరిగిన ట్విన్ సిటీస్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్‌లో 2023 నూతన సంవత్సర తెలుగు మరియు ఇంగ్లీష్ క్యాలెండర్ విడుదలైనది.

# దేవుడు చేసిన అద్భుతకార్యములు

**1. సామ్యేల్:** 2022 సెప్టెంబర్‌లో దేవుడు నన్ను ఒక పెద్ద ప్రమాదం నుండి తప్పించాడు. నా రాయల్ ఎన్‌ఫీల్డ్ బండి చైన్‌లాక్ ఎలా ఊడిపోయిందో తెలియదు. అది గమనించకుండానే నేను దాదాపు 60 కిలోమీటర్లవరకు వెళ్లి వచ్చాను. కాని దేవుడు ఎటువంటి అపాయం రాకుండా నన్ను సజీవుల లెక్కలో ఉంచాడు. నేను దాన్ని రిపేర్ చేయించడానికి వెళ్లినప్పుడు దుకాణదారుడు – మీరు ఈ బండి ఎలాగు నడిపించారు? లాక్ లేకుండా అంత దూరం వెళ్లి రావడం అసాధ్యం, ప్రమాదము జరిగిపోతుంది, మిమ్మును దేవుడే కాపాడాడు అని చెప్పినప్పుడు నేనెంతో ధైర్యం పొందాను. దేవుడే నన్ను కాచికాపాడాడు. నేను యు.పి.ఎఫ్.లో రిథమ్స్ వాయిస్తాను. నా తల్లి యు.పి.ఎఫ్. ప్రార్థనవీరురాలు. దేవుని కాపుదలనుబట్టి దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనాలు చెల్లిస్తున్నాను.

**2. సునీత సాల్మాన్, పద్మారావునగర్:** యు.పి.ఎఫ్.లో జరిగే తల్లుల సహవాసం నాకు ఎంతో ఆశీర్వాదకరంగా ఉంది. అక్టోబరు 2022లో ఒక రోజు నా పెద్ద కుమార్తె తీవ్రమైన తలనొప్పి, జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడుతుంది. ఆరోజు ఉదయం డాక్టర్‌కు చూయించినప్పుడు 5 రోజులకు మందులు వ్రాసి తగ్గకుంటే కరోనా పరీక్ష చేయించమన్నాడు. దేవుని మహాకృపనుబట్టి ఈ 3 సంవత్సరాల్లో మా కుటుంబంలో అలాంటి మాట వినబడలేదు. దేవుడు అద్భుతరీతిగా మమ్మును కాపాడాడు. నేను తల్లుల సహవాసంలో పాల్గొని దేవుని స్తుతించి – దేవా, కరోనా సమయంలోనే దాన్ని మా దగ్గరికి రానివ్వలేదు; కాని అంతా అయిపోయిందన్న సమయంలో డాక్టర్ ఈ మాట అన్నాడు, ప్రిస్క్రిప్షన్‌లో రక్తపరీక్షలు, కరోనా పరీక్ష వ్రాశాడు. నీవు స్వస్థపరచు అని ప్రార్థించాను. ఇంటికి వెళ్లి ప్రార్థన నూనె తలంతా మర్దన చేశాను. ఆమె మందులేమీ మ్రింగలేదు. నేనే బలవంతంగా ఒక మాత్ర వేశాను. మరుసటి రోజు ఉదయంలోగా అమ్మాయికి తలనొప్పి పూర్తిగా తగ్గిపోయింది. దేవుడు పూర్ణ స్వస్థత అనుగ్రహించి ఇక ఏ మందులు, పరీక్షలు అవసరం లేకుండా చేశాడు. నేనూ తల్లుల సహవాసానికి వస్తూ పరిశుద్ధ గ్రంథములోనుండి ఒక్కో స్త్రీ గూర్చి వింటూ వారివలె అనేకులకు ఆశీర్వాదకరంగా ఉండాలని ప్రేరేపింపబడుతూ ప్రోత్సాహం పొందుతున్నాను. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**3. శారమ్మ, రాంనగర్:** మా కుమారుడు ప్రగతినగర్‌లో ఎగ్జిబిషన్ పెట్టాడు. నాకు ముందు రోజు కలలో–రోడ్డుమీద వెళ్తున్నప్పుడు రోడ్డు ప్రమాదం జరిగినట్టు, పోలీస్‌వాళ్లు నన్ను తరుముతున్నా నేను దొరకడం లేదు. నేను వెంటనే లేచి ప్రార్థించి దేవుని స్తుతించాను. ఈ కీడు ఎవరిమీదికి రాకుండా కొట్టివేయి అని రోజాంతా ప్రార్థించాను. మా కుమారుడు – ఆదివారం సెలవు దినం గనుక బిజినెస్ బాగా జరుగుతుంది, కస్టమర్లు వస్తారని వెళ్లాడు. తిరిగివచ్చేటప్పుడు రాత్రివేళ ప్రయాణం మధ్యలో బండి గొలుసు ఊడిపోయిందట అయితే ఎక్కడా దుకాణాలు లేనందున రెండు గంటలు బైక్ తోసుకుంటు బాలనగర్‌వరకు వచ్చాడు. ఎప్పుడూ రాత్రి 10 గంటలకి ఇంటికి వచ్చేస్తాడు. నా భర్తగారు వనస్థలిపురంలో, బాబు ప్రగతినగర్‌లో ఎగ్జిబిషన్ పెట్టారు. ముందు మా బాబు రావాల్సింది కాని నా భర్తగారు వచ్చేశారు. ఫోన్ చేస్తే – అమ్మా, బండి చైన్ తెగిపోయింది. బండి తోసుకొంటూ వస్తున్నాను. దుకాణాలు మూసి ఉన్నాయి అని చెప్పాడు. ఎక్కడో పెట్రోల్‌బంక్‌లో పెట్రోల్ పోయించుకొని అతని అడిగితే – ఈరోజు ఆదివారం ఎక్కడా దుకాణాలు ఉండవు, త్వరగా మూసేస్తారు అని చెప్పాడట. అయితే అతను, మా కుమారుడు కలిసి నెమ్మదిగా చైన్ అంటిస్తే రాత్రి 12 గంటలకు ఇంటికి వచ్చాడు. ప్రార్థనలో ఉండడం వల్ల దేవుడు కీడు తొలగించాడని దేవుని స్తుతించాను. యు.పి.ఎఫ్. ప్రార్థనల్లో క్రమంగా పాల్గొనుచు అనేక మేలులను పొందుచున్నాను. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**4. ఆశ:** నేను మూడు సంవత్సరాలుగా యు.పి.ఎఫ్.కు వస్తూ జూమ్ ప్రార్థనల ద్వారా ఆశీర్వదింపబడుతున్నాను. ప్రభువు మమ్మును అధికంగా ఆశీర్వదించాడు. అందువలన నేను ఆర్థికంగా అవసరతలో ఉన్న నా సమీపస్తులకు సహాయపడ్డాను. నా భర్తగారు ఐదు కంపెనీలకు సి.ఈ.ఓ.గా ఉన్నారు. ముందు 13 లక్షల నష్టముకలిగి డిప్రెషన్‌లో ఉన్నాము. దేవుడు సహాయం చేయడం వలన అభివృద్ధిపరచబడ్డాము. వ్యాపారం బాగా అభివృద్ధి చెందుతుంది. నేను సంఘానికి వచ్చి మరీ దేవునికి కానుక సమర్పించు కొంటాను. అందునుబట్టి దేవుడు ఆర్థికంగా మమ్మునెంతో అభివృద్ధి చేశాడు. అంతేకాదు స్వంత గృహంకూడా అనుగ్రహించాడు. ఇవ్వడం ద్వారా మేము ఎంతగానో ఆశీర్వదింపబడ్డాము. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు

**5. సౌజన్య, పద్మారావునగర్:** నేను 2010లో రెవ.డా. జాయ్ చెరియన్ అమ్మగారి గూర్చి తెలిసికొన్నాను. మేము లండన్‌లో ఉన్నప్పుడు ఒక స్నేహితురాలు నాకు "దేవుని వెయ్యి నామములు" పుస్తకం ఇచ్చారు. వారంరోజుల సమయంలో ఆ పుస్తకం తిరిగి ఇవ్వాలన్నప్పుడు నేను ఆ "దేవుని వెయ్యి నామములు" ఒక బుక్‌లో వ్రాసికొని ప్రతి శుక్రవారము యూట్యూబ్‌లో అమ్మగారి వాక్యము వినేదాన్ని. 2011లో నేను, మా అత్తగారు రాంనగర్ యు.పి.ఎఫ్. చర్చి చిరునామా అడుగుతూ చివరికి చర్చికి వచ్చాము. నాకు పి.సి.ఓ.డి. సమస్య ఉంది గనుక విషయం చెప్పి అమ్మగారితో ప్రార్థన చేయించుకొన్నాను. నాకే తెలియదు గాని నాకు ప్రెగ్నెన్సీ వచ్చింది. అయితే మూడు నెలలకే బేబీ లోపలే చనిపోయిందని డాక్టర్ చెప్పారు. చనిపోయిన ఆ పిండం నెలరోజుల పాటు లోపల ఉన్నందున గర్భసంచికి సమస్య వస్తుంది. లేకుంటే ఆ ఇన్ఫెక్షన్ శరీరంలో వ్యాపించి మరేదైనా సమస్య వస్తుందని కాని మీరు ఇలా ఉన్నారంటే అది కేవలం దేవుని కృప తప్ప మరొకటి కాదని చెప్పారు.

నేను మరల ప్రార్థన సహాయంకొరకు అమ్మగారి దగ్గరికి వచ్చినప్పుడు అమ్మగారు ప్రార్థన చేశారు. అప్పుడు అదే సంవత్సరం (2011)లో డిసెంబర్ నెలలో మరల ప్రెగ్నెన్సీ నిర్ధారణ అయ్యింది. నన్ను ఐదవనెలవరకు జాగ్రత్తగా ఉండమన్నారు. నేను అలాగే ఉన్నాను. అనుకొననిరీతిగా నేను అమెరికా వెళ్లవలసి వచ్చింది. అలాగు కొన్ని కారణాలవలన నేను హాస్పిటల్‌కు వెళ్లలేకపోయినా ప్రతిరోజు "దేవుని వెయ్యినామములు" చదివేదాన్ని. నేను అమ్మగారి దగ్గరినుండి బాగా నేర్చుకొనిన విషయమేమిటంటే – వాగ్దానాలు ఎత్తిపట్టి ప్రార్థించడం. ఎల్లప్పుడు "యెహోవా స్వరము లేళ్లను ఈనజేయును." – కీర్తనలు 29:9 ఎత్తిపట్టి ప్రార్థించేదాన్ని. దేవా, నీవే నా గర్భమును తెరచావు; నీవే నన్ను నా బిడ్డను కాపాడు అని ప్రార్థించాను. డెలివరీకి రెండు వారాల ముందు డాక్టర్ దగ్గరికి వెళ్లే అవకాశము వచ్చింది. అప్పటివరకు నాకు, నా కడుపులో బిడ్డకు దేవుని వాగ్దానములు దేవుని నామములవలన కాపుదల లభించింది. నేను దూరంగా ఉండినప్పటికి దేవుని మాటలు నాకు సహాయ కరముగా మారినవి. దేవుడు నాకు సాధారణ ప్రసవం అనుగ్రహించాడు. 2012 డిసెంబర్‌లో నేను పాపని తీసికొని వచ్చి మందిరంలో అమ్మగారి దగ్గర సాక్ష్యం పంచుకొని పాపను చూపించి ప్రార్థన చేయించాను. 2016లో మరల అమ్మగారి దగ్గరికి వచ్చినప్పుడు నేను గర్భముతోనే ఉన్నాను. అమ్మగారు – ఖచ్చితంగా నీకు అబ్బాయే పుడతాడు అని పలికినప్పుడు దేవుడు నాతో చెప్పినట్లు అనిపించింది. అలాగే 2017, జూన్‌లో దేవుడు నాకు పండంటి

అబ్బాయిని అనుగ్రహించాడు. ఇన్ని సంవత్సరాల నా ప్రయాణంలో అనగా 2010 నుండి 2022 వరకు 12 సంవత్సరాలు నాకు అమ్మగారు ఆత్మీయతల్లి. ఆ తల్లి చెప్పిన మాటలు నన్నెంతో ప్రభావితము చేశాయి. ప్రతిరోజు ఏదు పాటలు పాడితే ఇంట్లో ఉంటే కష్ట నష్టములు, చింత, శ్రమ, ఇబ్బందులు, ఇరుకులు అన్నీ పోతాయి అని చెప్పారు. మరియు ఆడవాళ్లు ఏలాగు ఉండాలి? ఇతరుల ఇళ్లకు వెళ్లకూడదు; ముసలమ్మ ముచ్చట్లు చెప్పుకోకూడదు అనే మాటలు నా హృదయంలో భద్రము చేసికొన్నాను. నా ఇల్లు, నా ప్రార్థన, నా పిల్లలను స్కూల్‌కు పంపించడం, నా ఆఫీసు పని చేస్తూ అప్పుడప్పుడు అమ్మగారి వర్తమానములు వినడం తప్ప కాలక్షేపానికి ఇతరుల ఇళ్లకు వెళ్లను. అదే విధంగా ఎంత అవిశ్వాసియైన భర్త ఉన్నా సరే కోపము లేకుండా నా నోరు నేను కాచుకొంటాను. అమ్మగారు ఎప్పుడూ, ఎందులోకూడ మన మాట ఉప్పువేసినట్టు ఉండాలని చెప్పారు. ఆలాగు ప్రతి విషయంలో నా మాట చాలా జాగ్రత్తగా మాట్లాడుతాను. నా భర్త ఎప్పుడు ఏమి చెప్పినా, అది నాకు ఇష్టమున్నా లేకున్నా, అంగీకరించినా అంగీకరించకపోయినా, ఆయన చెప్పారు భర్తే కదా! శిరస్సు అని అమ్మ అన్నారు కాబట్టి అదేవిధంగా ఆయన ఏది చెప్పినా నేను విని గ్రహించుకొని అంతవరకే ఉంటాను కావున నేను దేవుని విశ్వసించుటకు ఆయన అవకాశము ఇచ్చారు. నేను ప్రతి విషయంలో అమ్మగారిని ఆత్మీయతల్లిగాను భావిస్తాను. నాకు ఏదైనా కష్టం అనిపించగానే అమ్మగారి దగ్గరకు వచ్చి ప్రార్థించుకొన్నప్పుడు నా కష్టం తీరిపోతుందనేది నా బలమైన విశ్వాసం. దేవుని నామమునకే సమస్త మహిమ కలుగును గాక. అమ్మగారికి వందనములు.

**6. కనపర్తి మార్గరేట్ డానియేల్, విద్యానగర్:** మా బాబుకు బాగా జలుబు చేసింది. నెలంతా అస్వస్థతగా ఉన్నాడు. వారం రోజులు బాగా చలిజ్వరం వచ్చి తగ్గిపోయింది. తరువాత వారము నాకు జ్వరం వచ్చినప్పుడు నాతోపాటు బాబుకు మరల జ్వరం వచ్చింది. మూడవ వారమంతా బాబుకు తీవ్రమైన జలుబు, దగ్గు ఉంది. నాకు కొంచెం భయం కలిగింది. మరల డాక్టర్‌కి చూయించాలి, డాక్టరు పరీక్షలు వ్రాస్తారేమో తరచుగా జ్వరం వస్తూ ఉంది కదా అని శుక్రవారము ఉపవాసప్రార్థన కూడికలో కూర్చొని – దేవా, బాబుకు ఇక జ్వరం రావద్దని ప్రార్థించుకొన్నాను. బాబు టెన్నిస్ ఆడుతాడు. అయితే శనివారం వెళ్లి టోర్నమెంట్ ఆడి ట్రోఫీ గెలుచుకొని వచ్చాడు. మరల జ్వరం రాలేదు, దేవునికి స్తోత్రములు. దేవుని సన్నిధిలో నా భయము తొలగిపోయింది. మనము చిన్నచిన్న వాటికి భయపడతాము, ముఖ్యంగా బిడ్డలకు ఏమైన అయితే తల్లులుగా బలహీనపడిపోతాము గాని మనకు బలము దేవుని సన్నిధిలోనే లభిస్తుంది.

నేను ప్రతి ఆదివారము సండే స్కూల్ పిల్లలకు పాఠాలు చెప్పడానికి యు.పి.ఎఫ్.కు వస్తుంటాను. నేను చాలా నెలలక్రితం – ఆదివారం దేవుని సన్నిధిలోనే గడపాలి, బయట వివాహాలు, ఇతర కార్యక్రమాలకు వెళ్లకూడదని అనుకొన్న కొన్ని రోజుల్లోనే అమ్మగారు ఆదివారం సాయంత్రం సండేస్కూల్ ఆరంభించారు. దేవుని కృపనుబట్టి ఆదివారం సాయంత్రం సండేస్కూల్‌లో టీచర్‌గా ఉండి ఆ ఆదివారం ఎక్కడికి వెళ్లకుండా ఉంటున్నాను. అదే సమయంలో నాకు ఒక శోధన ఎదురైంది. ఆ ఆదివారము సాయంత్రము ఇంట్లో అందరు వరల్డ్ క్రికెట్ మ్యాచ్ చూడడానికి వెళ్తున్నారు. ఫోన్ చేసి ఒక్కరోజు సండే స్కూల్‌కి రానని చెప్పమని ఇంట్లో అందరూ అన్నారు. నాకు అక్కడికి వెళ్లడం ఇష్టంలేదు. ప్రార్థించుకొంటున్నప్పుడు అమ్మగారే గుర్తుకు వచ్చారు. అమ్మగారు సేవకోసం ఎన్ని ఫంక్షన్లు, పార్టీలు వదులుకొని ఉంటారు? అమ్మగారు ఆలాగు త్యాగం చేసి ఉండకుంటే మనము ఇంతమందిమి ఆదరింపబడేవారము కాదు, మా కుటుంబాలు కట్టుకోలేకపోయేవారము అని ఆలోచించుకొంటుండగా నాకొరకే అన్నట్లు దైవజనులు ఇలా చెబుతున్నారు. నీ ముందు ఉన్న రెండు కార్యాల్లో ఏదో ఒకటి ఎంచుకోవాలన్నప్పుడు – దేవుని దృష్టిలో నిత్యత్వంలో ఈ రెండిట్లో ఏది విలువైందో అదే చెయ్యి అని చెప్పారు. కావున నేను నా భర్తగారికి రానని చెప్పి సండేస్కూల్‌కే వచ్చాను. దేవునికి స్తోత్రములు. నన్నెంతో ప్రోత్సహిస్తున్న అమ్మగారికి వందనములు.

**7. ఉమాదేవి:** నేను నా స్నేహితురాలి భర్త సురేష్‌గారి నిమిత్తము యు.పి.ఎఫ్. జూమ్ ప్రార్థన విన్నపము తెలియజేశాను. అతను బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. వారికి ముగ్గురు పాపలు. అతన్ని హైదరాబాద్‌లోని ఏ హాస్పిటల్‌లో చూయించినా – అతడు బ్రతకడు అని చెప్పారు. యాభై లక్షలకు పైనే ఖర్చు అవుతుంది; మీరు చికిత్స చేయించినా ఫలితము ఉండదు అని చెప్పారు. సంఘమైతే అతనికొరకు భారంగా ప్రార్థిస్తూ ఉంది. అతన్ని నిమ్స్, కిమ్స్ హాస్పిటల్స్‌లో చూయించారు. తర్వాత బెంగుళూరులోని టాటా ట్రస్ట్ హాస్పిటల్‌కు తీసికెళ్లారు. వారు అతన్ని చేర్చుకొని చికిత్స ఆరంభించారు గాని 99 శాతం క్యాన్సర్ ఉంది. ఒక శాతం మాత్రమే బాగయ్యే అవకాశం ఉంది, అదీ మీ దేవుని దయ అని చెప్పారు. చికిత్స ఆరంభించి 12 కీమోలు ఇచ్చారు. అప్పుడుకూడా సంఘము ప్రార్థన యోధులు జూమ్‌లో ప్రార్థనలు చేశారు. అతనికి కీమోలు ఇస్తున్న సమయంలో ఫిట్స్ వచ్చినవి, చెవులు వాసినవి గాని దేవుడు అన్నిట్లో అతనికి స్వస్థత అనుగ్రహించాడు చికిత్స అంతా జయకరంగా పూర్తయింది. దేవుడు దహించు అగ్నియై ఉన్నాడని చెప్పి నా స్నేహితురాలు హేమను ధైర్యపరచాను. వారికొరకు “దహించు అగ్ని” అనే నామము వ్రాశాను. అతని చికిత్సకు ఎంతో డబ్బులు అవసరము. దేవునిపై నమ్మికయుంచి ప్రార్థించినప్పుడు సి.ఎం. ఫండ్‌నుండి మూడు లక్షల రూపాయలు వచ్చినవి. అతని కంపెనీవారుకూడా అతనికి నాలుగు లక్షల రూపాయల సహాయము అందించారు. దేవుడు అందరి ప్రార్థన ఆలకించి ఆరోగ్యమును, ఆర్థికసహాయం అందించాడు. 12 కీమోల తర్వాత పరీక్షలు చేసినప్పుడు క్యాన్సర్ జీరో శాతం అని వచ్చింది. దేవుడు అతని స్వస్థపరచి క్షేమంగా ఇంటికి చేర్చాడు. ఇప్పుడు అతనికి క్యాన్సర్ లేదు. బ్లడ్ క్యాన్సర్ నుండి స్వస్థత ఇచ్చిన దేవునికి స్తోత్రములు. అమ్మగారికి, సంఘానికి నా వందనములు.

**8. భార్గవిరాజ్, సన్‌సిటీ:** నాకు 5 సంవత్సరాలకు తక్కువ వయస్సున్న ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారు తరచు జ్వరం, జలుబు, దగ్గుతో అనారోగ్యము పాలు అవుతున్నారు. అయితే యు.పి.ఎఫ్. నిరంతర ప్రార్థనద్వారా నా పిల్లలకు స్వస్థత కలిగింది; నా తల్లికి మోకాళ్ల నొప్పులనుండి స్వస్థత కలిగింది. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**9. వి. హెప్సిబా రూపేష్, పాలకొల్లు:** దేవుని కృపవలన నాకు వివాహమైన సంవత్సరానికి పాప జన్మించింది. తర్వాత ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ వచ్చి చాలా సీరియస్ అయ్యింది. ఫెలోపియన్ ట్యూబ్ బర్స్ట్ అయి ప్రాణాపాయం కలిగింది. కాని దేవుడు నన్ను తప్పించాడు. తర్వాతకూడా ఉన్న మరొక ట్యూబ్‌లో ఇన్ఫెక్షన్ వచ్చింది. ఎవరిని సంప్రదించినా ఫలితం లేకుండా పోయింది. లేజర్ చికిత్స చేసినా లాభం లేదన్నారు. అయితే నేను ఎప్పుడూ అమ్మగారి వాక్యం విని బలపడుతుంటాను ఎంతో ప్రోత్సహింప బడుతుంటాను. అమ్మగారు ఒకరోజు – ఒక సహోదరికి రెండు ఫెలోపియన్ ట్యూబ్‌లు పాడైనవి, ఇక పిల్లలు పుట్టరని డాక్టర్స్ నిర్ధారించేశారు, నేను వారికి యేసే మార్గం, సత్యం, జీవం (యోహాను 14:6) కనుక ఆయనే నీకు మార్గం కలుగజేస్తాడని చెప్పి ప్రార్థించిన తర్వాత ఆమె గర్భము దాల్చి బిడ్డను కన్నదని చెప్పిన మాటను విశ్వసించి నేనూ ఆ వాక్యం ఎత్తిపట్టి ప్రార్థిస్తూ గర్భఫలముకొరకు దేవుని వేడుకొన్నాను. దేవుడు కనికరించి మొదటి పాప పుట్టిన ఆరు సంవత్సరాల తర్వాత గర్భము తెరచి కుమారుని, ఆ తర్వాత కుమార్తెను అనుగ్రహించాడు. దేవుడు మమ్మును ముగ్గురు బిడ్డలతో ఆశీర్వదించాడు. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**10. సీతాదేవి, కూకట్‌పల్లి:** మేము రెండు సంవత్సరాల కన్నా ముందు నుండి మా కుమార్తె భవ్యకు వివాహము చేయాలని ప్రణాళిక వేస్తున్నాము. దేవుని కృప అమ్మగారు, సంఘము ప్రార్థనలవలన 14.12.2022న మేము

ఆమె వివాహము చాలా బాగా జరిపించాము. వివాహ కార్యములన్నీ ఎంతో బాగా జరిగినవి. నా కుమార్తె యు.ఎస్.ఎ. నుండి సకాలంలో రాగలుగుటకు దేవుడు సహాయం చేశాడు. మేము 4 డిసెంబర్ 2022న ఎంగేజ్‌మెంట్ పెట్టుకొన్నాము. యు.పి.ఎఫ్. ప్రార్థనలవలన ఎంగేజ్‌మెంట్‌కు 4 గంటల ముందు ఆమె ఇక్కడకు చేరుకోగలిగింది. ఉదయం 4 గంటలకు ఆమె ఇక్కడకు చేరుకోగా ఉదయం 8 గంటలకు ఎంగేజ్‌మెంట్ ఆరంభమైంది. మేము ఏలాగు అలా నిర్ణయం తీసికొన్నామో తెలియదు గాని దానికి అనుగుణంగా మేము ఏర్పాట్లు చేసికొన్నాము జూమ్ ప్రార్థనలో నేను - మా అమ్మాయి సకాలంలో చేరుకోవాలని ప్రార్థన విన్నపము తెలియజేశాను. ఎందుకంటే తరచుగా విమానాల రాకపోకల్లో ఆలస్యం జరుగుతూ ఉంటుంది. మేము మా స్వస్థలమైన విజయవాడలో ఎంగేజ్‌మెంట్‌కు అన్ని ఏర్పాట్లు చేసికొన్నాము. దేవుని కృపవలన అమ్మాయి సకాలంలో వచ్చింది. ఎంగేజ్‌మెంట్ ఎంతో బాగా జరిగింది. మేము హైదరాబాద్‌లో ఉంటాము కాని బంధువులందరు అక్కడ ఉంటారని మా గ్రామంలో అలా ఏర్పాటు చేశాము. యు.పి.ఎఫ్. సంఘ ప్రార్థనలు మాకు ఎంతో తోడ్పడినవి.

ఈ వివాహ సంబంధానికి ముందు అమ్మగారి సలహా మేర ఆ అబ్బాయిని అంగీకరించడము దేవుని చిత్తమా లేదా అని 21 రోజులు ఉపవసించి ప్రార్థించాము. ఎందుకంటే ఏదైనా వివాహ సంబంధము వచ్చినప్పుడు 21 రోజులు ఉపవసించి ప్రార్థించి దేవుని చిత్తమో కాదో తెలిసికోవాలని అమ్మగారు ఎప్పుడూ చెబుతుంటారు. ఆలాగు రెండుమూడు సంబంధాలు కుదరలేదు. ఉపవాస ప్రార్థనలు చేస్తున్నప్పుడు దేవుడు మమ్మును నడిపించాడు ఈ సంబంధము అమ్మగారికి తెలియజేసినప్పుడు అమ్మగారు ముందుకు వెళ్లమని చెప్పారు. నేను, నా కుమార్తె 21 రోజులు ఉపవసించి ప్రార్థించాము. అన్ని విధాలుగా దేవుడు సహాయం చేశాడు. దేవుని సహాయంవలననే ఇంత గొప్ప కార్యం చేయగలిగాము. వివాహము అనంతరము కొడుకు కుటుంబం కూతురు కుటుంబం తిరిగి యు.ఎస్. వెళ్లి వారి ఉద్యోగాల్లో కొనసాగుటకు దేవుడు కృపనిచ్చాడు. 2022లో నా కుమార్తె వివాహములో, నా భర్త ఆరోగ్య విషయంలో, మేము యు.ఎస్. వెళ్లి వచ్చే విషయంలో దేవుడు కృప చూపాడు. దేవుని కృపవలన నేను దేవుని సన్నిధిలో ఎక్కువగా గడపగలిగాను, సంతోషకరమైన జీవితము జీవిస్తున్నాము. నేను ఎక్కడున్నా దేవునిలో ఆనందించుటకు యు.పి.ఎఫ్. ఆన్‌లైన్ ప్రార్థనలు నాకెంతో సహాయపడినవి. నేనెంతో కాలంనుండి నా గృహంలో ప్రార్థన కూడిక ఏర్పాటు చేసికోవాలని ఆశించాను. దేవుడు కృపచూపి ఆటంకాలన్నీ తొలగించి ఎంగేజ్‌మెంట్ కన్నా ముందు యు.పి.ఎఫ్. సంఘముద్వారా ప్రార్థన కూడిక జరిగించాడు. దేవునికి స్తోత్రములు, అమ్మగారికి వందనములు. ✿

## యూత్ రిట్రీట్

2023, జనవరి 26న ఉ॥ 10 గం॥ల నుండి సా॥ 4 గం॥ల వరకు వి.ఎస్.టి. ఫంక్షన్ హాల్, బాగ్‌లింగంపల్లిలో యూత్ రిట్రీట్ ఎంతో జయకరముగా జరిగింది. దాదాపు 230 మంది పాల్గొన్నారు. స్తుతి ఆరాధన, కొరియో ప్రదర్శన, యోనా గ్రంథంపై వ్రాత పరీక్ష జరిగినవి. పాస్టర్ జోసెఫ్ రాయ్ గారు యూత్ రిట్రీట్ కొరకు ఎంపిక చేసిన **"నేను నీకేమి చేయగోరుచున్నావు"** - మార్కు 10:51 అనే అంశముపై వాక్యపరిచర్య చేయగా సహోదరి రేచెల్ ఆలీస్ గారు అనువాదము చేశారు. అమ్మగారు **"యౌవనస్థులకు సలహాలు"** అనే అంశముపై మాట్లాడి హాజరైన వారికందరికి నూనెరాచి అభిషేక ప్రార్థన చేశారు. క్విజ్‌లో గెలుపొందిన వారికి బహుమతులు, ప్రసంగములో అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పిన వారికి అమ్మగారు విలువైన బైబిల్సును, నగదు బహుమానములను అందించారు. ప్రేమ విందు ఏర్పాటు చేయబడింది.

## యు.పి.ఎఫ్. కృతజ్ఞత కూడిక

యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ కృతజ్ఞత కూడిక 2023 జనవరి 23, సోమవారము ఉ॥ 10 గం॥ల నుండి మ॥ 3 గం॥ల వరకు వి.ఎస్.టి. ఫంక్షన్ హాల్, బాగ్‌లింగంపల్లినందు ఎంతో జయకరముగా జరిగింది. రెవ.డా. జి. సామ్యేల్ గారు, ఈవా సామ్యేల్ పాస్టరమ్మ, సిస్టర్ అంశుమతి మేరి, రెవ. టి.ఎమ్. కుమార్, సహోదరి రేచెల్ శాంతి, రెవ. డేవిడ్ ప్రశాంత్, సహోదరి ప్రియాంక, సహోదరి రోస్ శార గార్లు పాల్గొని రెవ. డా. జాయ్ చెరియన్ అమ్మగారికి జన్మదిన శుభములు తెలియజేశారు. పాస్టర్ డేవిడ్ ప్రశాంత్ గారు **"యేసు తల్లి అక్కడ ఉండెను"** అనే క్లుప్త వర్తమానము అందించారు. చెరియన్ అయ్యగారు, డా. స్టీఫెన్ పాల్ గారి మినిస్ట్రీస్‌నుండి వచ్చిన సహోదరులు, అమలాపురం పాస్టర్లు, బ్రదర్ ఎజ్రా శాస్త్రి గారు, యు.పి.ఎఫ్. వివిధ విభాగాలవారు సంఘ సభ్యులు పుష్ప గుచ్ఛాలు, శాలువాలు, పూలమాలలు, కిరీటాలు పెట్టి శుభములు తెలిపి అమ్మగారిని అయ్యగారిని సన్మానించారు. యు.పి.ఎఫ్. సండే స్కూల్ చిన్నబిడ్డలు సాంస్కృతిక కార్యక్రమంద్వారా దేవుని స్తుతించారు. యు.పి.ఎఫ్. స్టాఫ్ అమ్మగారిని "ప్రసంగ శిరోమణి" అనే బిరుదుతో సత్కరించారు. అమ్మగారు ప్రార్థించి దేవుని స్తుతించి **"పిలుపు గొప్పది"** అనే అంశముపై మాట్లాడి తన సాక్ష్యము పంచుకొన్నారు. యు.పి.ఎఫ్. అన్ని విభాగాలవారు పాటలుపాడి దేవుని ఆరాధించారు. అమ్మగారి ప్రథమ కుమారుడు బ్రదర్ అఖిల్ చెరియన్ గారు జన్మదిన శుభములు తెలిపి కేక్ కటింగ్‌లో పాల్గొన్నారు. ప్రేమ విందు ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమము పూర్తి ప్రసారము Joy cherian live అని YouTube లో పొందుపరచబడింది.

## సంపూర్ణ రాత్రి ప్రార్థన - పునఃప్రారంభము

రెవ. డా. జాయ్ చెరియన్ గారు యు.పి.ఎఫ్. సేవ ఆరంభమునుండి సంపూర్ణరాత్రి ప్రార్థనకు ఎంతో ప్రాముఖ్యతను ఇచ్చారు. 2012, జూలై 25న అమ్మగారిచే ప్రతిష్ఠాత్మకముగా ఆరంభించిన సంపూర్ణ రాత్రి ప్రార్థన 2020, ఫిబ్రవరి 26 వరకు ప్రతినెల చివరి బుధవారము రాత్రి 9 గం॥ల నుండి ఉ॥ 5 గం॥ల వరకు తొమ్మిది సంవత్సరాలు సెంటినరి బాప్టిస్ట్ చర్చ్, సికింద్రాబాద్‌లో ఎంతో జయకరంగా జరిగింది.

కరోనా మహమ్మారి కారణముగా 2020 నుండి 2022 వరకు మూడు సంవత్సరాలు ప్రతినెల చివరి బుధవారము సా॥ 5 గం॥ల నుండి రా॥ 12 గం॥ల వరకు సగటురాత్రి ప్రార్థన ఆన్‌లైన్ జూమ్ ద్వారా నిరంతరాయంగా కొనసాగింపబడింది.

ప్రభువుయొక్క మహా కృపనుబట్టి 25.01.2023 చివరి బుధవారము రాత్రి 9 గం॥లకు పునఃప్రారంభింపబడి ఉ॥ 5 గం॥ల వరకు ఎంతో జయకరముగా జరిగింది. అమ్మగారు **దేవుని ప్రేమిస్తే..** అనే వర్తమానమును, సహోదరి అంశుమతి మేరి గారు **"పరాక్రమముగల శూరునివలె యెహోవా నాకు తోడైయున్నాడు"** - యిర్మీయా 20:11 అనే వర్తమానమును అందించారు. డా॥ ఆశిష్ చౌహాన్ "Health & Wealth of the family is in the hands of the women" అనే అంశముపై మాట్లాడి అనేకుల ప్రశ్నలు, సందేహాలకు వైద్య సలహా వాక్యము ఆధారంగా తెలియజేశారు. చక్కని ఆరాధన, సాక్ష్యములు, ప్రార్థన విన్నపముల కార్డ్స్‌కొరకు రాత్రంతా ప్రార్థనలు జరిగినవి. వచ్చిన వారికందరికి వాగ్దానముతో పాటు టీ, బిస్కెట్స్ ఇవ్వబడినవి.

# యు.పి.ఎఫ్. ఆధ్యాత్మిక రచనలు

జాయ్ చెరియన్ గారు రచించిన పుస్తకములు మీకు అందుబాటులో ఉన్నవి. యు.పి.ఎఫ్. ఆఫీసులో మీకు లభ్యమగును. పోస్టుద్వారా కావలసినవారు పుస్తకాల వెలతోపాటు పోస్టల్ ఛార్జీ అదనంగా యం.ఓ. ద్వారా పంపగలరు.

**ఈ క్రింది పుస్తకములు కావలసినవారు మా చిరునామాను సంప్రదించండి :**

| | |
|---|---|
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - I to X** | **వెల రూ. 150/-** |
| 1–100 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **(each one)** |
| **"దేవుని వెయ్యి వాగ్దానములు" - Vol - I** | **వెల రూ. 150/-** |
| 1–100 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | |
| **"దేవుని వెయ్యి ఆదేశములు" - Vol - I to III** | **వెల రూ. 150/-** |
| 1–100 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **(each one)** |
| **"హృదయ పరీక్ష"** 40 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 150/-** |
| **"అద్భుత కార్యములు" - Vol - I to IV** | **వెల రూ. 150/-** |
| | **(each one)** |
| **"విశ్వాసి యాత్ర కీర్తనలు"** (1000 పాటలు) | **వెల రూ. 150/-** |
| **"జీవపు మాటలు" పుస్తకము** (తెలుగు మరియు ఇంగ్లీషు) | **వెల రూ. 20/-** |
| **"దైవిక స్వస్థత" పుస్తకము** (తెలుగు మరియు ఇంగ్లీషు) | **వెల రూ. 20/-** |
| **"నన్ను మలిచిన నా దేవుడు"** జాయ్ చెరియన్‌గారి అనుభవసాక్ష్యము(తెలుగు) | **వెల రూ.20/-** |
| **"పక్షిరాజు" పుస్తకము** (తెలుగు మరియు ఇంగ్లీషు) | **వెల రూ. 20/-** |
| **"రహస్య పాపములు" పుస్తకము** (తెలుగు) | **వెల రూ. 20/-** |
| **"అమ్మ మాటలు" పుస్తకము** (తెలుగు) | **వెల రూ. 20/-** |
| **"మండుచున్న కాగడ" పుస్తకము** (దేవుని పరిచర్యలో స్త్రీలు)(తెలుగు) | **వెల రూ. 20/-** |
| **"తల్లి ఒప్పకోలు" పుస్తకము** (తెలుగు) | **వెల రూ. 20/-** |
| **"వెయ్యి నామములు" పుస్తకము** (ఇంగ్లీషు మరియు తెలుగు) | **వెల రూ. 20/-** |
| **"వెయ్యి వాగ్దానములు" పుస్తకము** (ఇంగ్లీషు మరియు తెలుగు) | **వెల రూ. 20/-** |
| **"వెయ్యి ఆదేశములు" పుస్తకము** (ఇంగ్లీషు మరియు తెలుగు) | **వెల రూ. 10/-** |
| **"మందిరముకొరకు వాగ్దానములు"** (ఇంగ్లీషు మరియు తెలుగు) | **వెల రూ. 10/-** |
| **"మనము దేనికొరకు ప్రార్థించాలి"** (ఇంగ్లీషు మరియు తెలుగు) | **వెల రూ. 10/-** |
| **"నూతర సంవత్సర క్యాలెండరు"** (తెలుగు మరియు ఇంగ్లీషు) | **వెల రూ. 60/-** |

## విశ్వాసులకు విజ్ఞప్తి



**క్రీస్తునందు ప్రియ విశ్వాసులారా,**

నేను ఒక ముఖ్యమైన కార్యము మీతో పంచుకోవాలని ప్రేరణ కలిగియున్నాను. ప్రార్థనకూడా చేయాలని మిమ్మును కోరుతున్నాను. ఎందుకంటే ప్రార్థన అద్భుతాలు చేస్తుంది. ప్రార్థించినప్పుడే మనము ప్రభువుకొరకు గొప్పకార్యాలు చేయగలము. మనము మానవులము కాని దేవుడు తన ఆత్మతో మనలను నింపి దేవునికొరకు ఘనమైన కార్యాలు చేయడానికి వాడుకొంటాడు. **"తమ దేవుని నెరుగువారు బలము కలిగి గొప్ప కార్యములు చేసెదరు."** – దానియేలు 11:32

యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (యు.పి.ఎఫ్.) 28 సంవత్సరముల నుండి ప్రజలకు సేవలు అందిస్తుంది. యు.పి.ఎఫ్.కు ఒక సొంత మందిరమంటూ లేదు. ఇంతవరకు ఆరాధన మందిరం కట్టబడలేదు కాని మా తండ్రి పాస్టర్ ఎ.ఎన్. మాథ్యూగారు నిర్మించిన ఆలయంలో ఆరాధన జరుగుతూ వచ్చింది. పట్టజాలనంత జనాలు వచ్చినప్పుడు ఫంక్షన్ హాల్స్‌లో ఆరాధనలు జరిపించాము. కాని ఇప్పుడు సమయం వచ్చింది. తప్పకుండా యు.పి.ఎఫ్.కు ఒక ఆలయం నిర్మించాలని ప్రభువు నన్ను ప్రేరేపించాడు. సరియైన స్థలం కొనాలి; మందిరం నిర్మాణం చేయాలి; దేవుడు సహాయకులను మంచి ఆలోచనకర్తలను అనుగ్రహించాలి. పెద్దలందరు కూడి ఈ కార్యాన్ని చేయాలని ప్రార్థిస్తున్నాను.

ఇటీవల యునైడెడ్ పీపుల్స్ ఫెలోషిప్ ట్రస్ట్ బిల్డింగ్ ఫండ్ అని ఒక అకౌంట్ ఏర్పాటు చేశాము. ఎవరినీ బలవంతము చేయడం లేదు. ఇది దైవకార్యము. మీకు ప్రేరణ కలిగిన కొలది దైవకార్యానికి పవిత్రమైన, సంపూర్ణమైన హృదయంతో ఇవ్వాలి. ఎవరి ఒత్తిడిచేతగాని, బలవంతముచేత గాని మనము ఇవ్వకూడదు. కాబట్టి నేను దేవునికి ప్రార్థన చేస్తున్నాను; మీకు తెలియజేస్తున్నాను. దేవుడు మిమ్మును ప్రేరేపించి కార్యము చేయాలి. దేవుడు మిమ్మును ప్రేరేపించిన కొలది ఈ అకౌంట్‌లో మీరు మీ విలువైన విరాళాలు పంపిస్తే ప్రతిపైసా భద్రంగా పొందుపర్చి తప్పకుండా మందిరనిర్మాణానికి వినియోగిస్తామని తెలియజేస్తున్నాను. ఒకవేళ మీరు ఇతర యు.పి.ఎఫ్. బ్యాంక్ ఖాతాల్లోకి పంపినా అది యు.పి.ఎఫ్. బిల్డింగ్ ఫండ్ అకౌంట్‌లోకి ట్రాన్స్‌ఫర్ చేస్తామని తెలియజేస్తున్నాను.

ముఖ్యంగా మీరు ఈ కార్యంకొరకు ప్రార్థన చేయాలి. యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్‌ద్వారా ఆశీర్వదింపబడినవారు కోకొల్లలుగా ఉన్నారు. మనము ఎక్కువగా ప్రకటనలు చేసి ఎప్పుడూ గొప్పలు చెప్పుకోలేదు. దేవుడు మన ప్రయత్నాలు చూస్తున్నాడనే విశ్వాసం నాకు ఉన్నది. 31 సంవత్సరాలు మీరు యు.పి.ఎఫ్. ద్వారా ఆశీర్వదింపబడ్డారు. కావున మీరు తప్పకుండా యు.పి.ఎఫ్. యెడల కృతజ్ఞులైయుండాలి. దీవింపబడినవారికి నేను తెలియజేస్తున్నాను. మీకు తప్పకుండా యు.పి.ఎఫ్. పట్ల ఒక కర్తవ్యం ఉంది. తప్పకుండా మీరు మీ శాయశక్తుల సహాయపడాలి. నేను ప్రభువు ప్రేరణతో మీకు ఈ విషయం తెలియజేస్తున్నాను. ప్రభువు–**"నన్ను ప్రేమించువారిని ఆస్తికర్తలుగా చేయుదును వారి నిధులను నింపుదును."** – సామెతలు 8:21 అనే వాగ్దానమును నాకు గుర్తు చేశాడు. మనము ప్రభువును ప్రేమిస్తున్నాము; సేవిస్తున్నాము; ఆయన మాటకు విధేయులౌతున్నాము కావున తప్పకుండా ఈ కార్యం జరుగుతుందని నేను విశ్వసిస్తున్నాను. మీరుకూడా దేవుడు నా దర్శనం నెరవేర్చునట్లు ప్రార్థించాలని కోరుతున్నాను. దేవునికి సమస్తం సాధ్యమని నేను హృదయపూర్వకముగా నమ్ముచున్నాను. దేవుడు మిమ్ములనందరినీ ఆశీర్వదించును గాక!

## United Peoples Fellowship Trust Building Fund Account

Bank and Account Details

**Account Name : United People's Fellowship Trust Building Fund**

**A/c No. : 630501062130**    **Bank : ICICI - Himayat Nagar Branch**    **IFSC Code : ICIC0006305**

RNI. No. APTEL 2007/24270



## యు.పి.ఎఫ్. బ్యాంకు ఖాతాల వివరములు

**యు.పి.ఎఫ్. యూనియన్ బ్యాంకు ఖాతా వివరములు**

| | |
|---|---|
| ఖాతా సంఖ్య | : 133911100000946 |
| ఖాతా రకం | : కరెంట్ ఖాతా |
| ఖాతా పేరు | : యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ |
| ఖాతా శాఖ | : రాంనగర్, హైదరాబాద్. |
| ఐ.ఎఫ్.ఎస్.సి. కోడ్ | : UBIN0813397 |

**యు.పి.ఎఫ్. ఎస్.బి.ఐ. బ్యాంకు ఖాతా వివరములు**

| | |
|---|---|
| ఖాతా సంఖ్య | : 67088374386 |
| ఖాతా రకం | : కరెంట్ ఖాతా |
| ఖాతా పేరు | : యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ |
| ఖాతా శాఖ | : రాంనగర్, హైదరాబాద్. |
| ఐ.ఎఫ్.ఎస్.సి. కోడ్ | : SBIN0012917 |

**చెక్కులు : యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ పేరుతో**
(చెక్కు వెనుక మీ పేరు మరియు ఫోన్ నెంబర్ తప్పక వ్రాయగలరు)
**ఫోన్ పే / జీ.పే (గూగుల్ పే/తేజ్) : 7901236907**
**పి.ఓ.ఎస్ : కార్డ్ స్వైప్**

ప్రార్థించండి! **ప్రకటన** పాల్గొనండి!

## యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)

ఫోన్ : 9550504718, 9030757571

**ఆదివారము ఆరాధనలు**

**"ఉదయకాల ఆరాధన మరియు సండే స్కూల్"**
ఉ॥ 6 గం॥ల నుండి ఉ॥ 9 గం॥ల వరకు

**"సాయంకాల ఆరాధనలు మరియు సండే స్కూల్"**
తెలుగు ఆరాధన: ప్రతి ఆదివారము సా॥ 6 గం॥ల నుండి రా॥ 9 గం॥ల వరకు
ఇంగ్లీష్ సర్వీస్ (జూమ్ లో మాత్రమే): ప్రతి ఆదివారము సా॥ 4 గం॥ల నుండి సా॥ 6 గం॥ల వరకు

**వి.ఎస్.టి. ఫంక్షన్ హోల్**, బాగ్ లింగంపల్లి రోడ్, హైదరాబాద్‌లో జరుగును.
YOUTUBE మరియు ZOOM ప్రత్యక్ష ప్రసారము (LIVE)
రాంనగర్ యు.పి.ఎఫ్. చర్చిలో డిజిటల్ సర్వీసు జరుగును.

ప్రతి రోజు **"ఉదయకాల ప్రార్థన" ఉ॥ 5 గం॥ల నుండి 7 గం॥ల వరకు**
ZOOM ప్రత్యక్ష ప్రసారము (LIVE)

**ఇతర వివరములకొరకు :**
9550504718, 9030757571 నెంబర్లను సంప్రదించగలరు.

**Zoom Meeting ID : 9550504718**
**Passcode : 7777**

**– జాయ్ చెరియన్**

## యు.పి.ఎఫ్. ఆధ్యాత్మిక టి.వి. కార్యక్రమము

# "జీవపు మాటలు"

**కల్వరి** ఛానెల్‌లో
ప్రతి రోజు ఉ॥ 9.00 గం॥లకు మరియు రా॥ 10.30 ని॥లకు

**శుభవార్త** ఛానెల్‌లో
ప్రతి రోజు సోమ నుండి శుక్రవారము వరకు ఉ॥ 8.00 గం॥లకు
ప్రతి శుక్రవారము మ॥ 2.30 ని॥లకు
ప్రతి శనివారము మ॥ 12.00 గం॥లకు

**ఆరాధన** ఛానెల్‌లో
ప్రతి రోజు మ॥ 2.00 గం॥లకు

**నిరీక్షణ** ఛానెల్‌లో
ప్రతి రోజు ఉ॥ 10.00 గం॥లకు

జాయ్ చెరియన్ గారు దైవ వర్తమానమును అందించెదరు. వీక్షించి, దైవాశీర్వాదము పొందండి. ఈ కార్యక్రమము కొనసాగించుటకు ప్రార్థించండి, సహకరించండి.

ప్రభు సేవలో
**– జాయ్ చెరియన్**

మా చిరునామా :

**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)**
# 1-9-52/E/3, రాంనగర్ ఈ-సేవ కు
ఎదురుగా ఉన్న గౌతమ్ హైస్కూల్ వీధి,
మూడవ కుడి మలుపు, రాంనగర్, హైదరాబాద్ - 20.
ఫోన్ : 9030757571, 9550504718

*VISIT US AT :*
*Email : joycherian@hotmail.com,*
Subscribe : Youtube 'Joy Cherian live'

వెబ్‌సైట్ : www.upf.org.in

ఆడియో ద్వారా ప్రసంగాలు వినాలన్నా, దేవుని వెయ్యినామముల ప్రసంగములు మీరు ఇంగ్లీషు భాషలో చదువవలెనన్నా, మా వెబ్‌సైట్‌ను దర్శించండి

Owned, Edited, Printed & Published by : JOY CHERIAN, United People's Fellowship,
# 1-9-52/E/3, Opp. Ramnagar e-seva Gowtham High School Lane, Third Right Turn,
Ramnagar, Hyderabad - 500 020, (T.S.), INDIA. Ph : 9550504718, 9030757571
Printed at : Sandhya Printing Works, # 1-7-1002/7/4/8, Ramnagar 'X' Road, Hyderabad - 500 020. Ph : 27619862